

మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్,



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY









సంపుటి 10 | సంచిక 136 | కర్నూలు | గురువారం జూన్ 12, 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# తల్లికి వందనం



## మాట నిలబెట్టుకున్న సర్కార్.. రేపే నిధులు విడుదల



అమరావతి, జూన్ 11: సూపర్ సిక్స్ హామీల్లో మరో ముఖ్యమైన హామీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తల్లికి వందం పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా రేపు (గురువారం) తల్లులకు కానుకగా తల్లికి వందనం నిధులు ఇవ్వాలని నిర్ణయించింది. తల్లికి వందనం నిధుల విడుదలకు కూటమి ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మొత్తం 67 లక్షల మందికి తల్లికి వందనం పథకం నిధులను వారి వారి ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయనుంది.ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తామన్న మేనిఫెస్టో హామీ మేరకు పథకం అమలుకు నిర్ణయం తీసుకుంది సర్కార్. తల్లికి వందనం కింద ఒక్కొక్కరికి 15 వేలు చప్పున ప్రభుత్వం చెల్లించనుంది. ఈ మేరకు 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకం వర్తించనుంది. తల్లికి వందనం పథకం కింద రేపు తల్లుల ఖాతాల్లో రూ.8745 కోట్లను కూటమి ప్రభుత్వం జమ చేయనుంది. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం నిధులు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు అర్ధరాత్రి నుంచే నిధులు విడుదలకానున్నాయి. 1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చేరే విద్యార్థులకు కూడా తల్లికి వందనం పథకం అమలు కానుంది.అడ్మిషన్లు పూర్తి అయ్యి డేటా అందుబాటులోకి రాగానే ఆ విద్యార్థుల తల్లుఖాతాల్లో నిధులు జమకానున్నాయి. ఈ మేరకు విధి విధానాలను ఖరారు చేస్తూ ఈరోజు అర్ధరాత్రికి ప్రభుత్వం జీవో విడుదల చేయనుంది. సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలను ప్రభుత్వం అమలు చేసిన విషయం తెలిసిందే. ఇక తల్లి వందనం నిధుల విడుదల చేయాలని నిర్ణయించి ఇచ్చిన మాటను నిలుపుకుంది కూటమి సర్కార్.


## సింగర్ మంగ్లీ బర్త్‌డే పార్టీలో డ్రగ్స్ కలకలం.!



చేవెళ్ల : ప్రముఖ టాలీవుడ్ సింగర్ మంగ్లీ పుట్టినరోజు వేడుకలు వివాదాలకు దారి తీశాయి. చేవెళ్లలోని త్రిపుర రిసార్టులో మంగ్లీ బర్త్‌డే పార్టీ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించగా.. ఈ దాడుల్లో భారీగా గంజాయి, విదేశీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ పార్టీకి హాజరైన పలువురికి నిర్వహించిన వైద్య పరీక్షల్లో డ్రగ్స్ పాజిటివ్‌గా తేలడం కలకలం సృష్టించింది.చేవెళ్ల మండలం పరిధిలోని త్రిపుర రిసార్టులో మంగ్లీ పుట్టినరోజు వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ పార్టీకి సినీ, రాజకీయ ప్రముఖులతో పాటు పలువురు యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అయితే పార్టీలో మాదకద్రవ్యాల వినియోగం జరుగుతుందన్న సమాచారంతో పోలీసులు రిసార్టుపై దాడులు చేశారు.అయితే ఈ సోదాల్లో పెద్ద మొత్తంలో గంజాయి, వివిధ రకాల విదేశీ మద్యం సీసాలు లభ్యమయ్యాయి. పార్టీలో ఉన్న పలువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, వారికి డ్రగ్ టెస్టులు నిర్వహించారు. ఈ పరీక్షల్లో కొన్ని సాంపుల్స్‌కు డ్రగ్స్ పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు తెలిసింది. డ్రగ్స్ వినియోగించిన వారిలో కొందరు ప్రముఖుల పిల్లలు కూడా ఉన్నట్లు సమాచారం.ఈ ఘటనతో సినీ వర్గాల్లో, ముఖ్యంగా యువతలో మాదకద్రవ్యాల వాడకంపై మరోసారి ఆందోళన వ్యక్తమవుతోంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు, దీనిపై లోతైన దర్యాప్తు చేస్తున్నారు. పార్టీ నిర్వాహకుల పాత్రపైనా పోలీసులు దృష్టి సారించారు. డ్రగ్స్ సరఫరా వెనుక ఉన్న అసలు సూత్రధారులను పట్టుకునేందుకు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## దేశంలో కరోనా కలకలం..

### ప్రధానితో మీటింగ్‌కు ముందు ఆర్టీపీసీఆర్ టెస్టు తప్పనిసరి..!



దేశంలో కరోనా వైరస్ కలకలం రేపుతోంది. గత కొన్నిరోజులుగా అన్ని రాష్ట్రాల్లోనూ కొత్త కేసులు వెలుగు చూస్తున్నాయి. తాజాగా దేశంలో క్రియాశీల కేసుల సంఖ్య 7వేలు దాటింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందు జాగ్రత్త చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగానే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో భేటీకి ముందు మంత్రులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ టెస్టు చేయించు కునేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం మంగళవారం ఉదయం 8 గంటల నుంచి బుధవారం ఉదయం 8 గంటల వరకూ 306 మందికి పాజిటివ్‌గా తేలింది. కేరళలో అత్యధికంగానిన్నఒక్కరోజే170 కేసులు బయటపడ్డాయి. ఆ తర్వాత గుజరాత్‌లో 114 కేసులు వెలుగు చూశాయి. తాజా కేసులతో కలిపి దేశంలో మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 7,121కు పెరిగింది. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ 8,573 మంది మహమ్మారిబారి నుంచి కోలుకున్నారు. 24 గంటల్లో ఆరు మరణాలు సంభవించాయి.మహారాష్ట్రలోఒకరు, కర్ణాటకలో ఇద్దరు, కేరళలో ముగ్గురు కొవిడ్ కారణంగా ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఈ ఏడాది ఇప్పటి వరకూ కరోనా కారణంగా మరణించిన వారి సంఖ్య 74కి ఎగబాకింది.

**రాష్ట్రాల వారీగా కొవిడ్ కేసులు ఇలా.. :** కేరళ రాష్ట్రంలో అత్యధికంగా 2,223 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. ఆ తర్వాత గుజరాత్ (1,223), ఢిల్లీ(757),పశ్చిమ బెంగాల్ (747), మహారాష్ట్ర (615), కర్ణాటక (459), ఉత్తరప్రదేశ్ (229), తమిళనాడు (204), రాజస్థాన్ (138), హర్యాణా (125), ఆంధ్రప్రదేశ్ (72), మధ్యప్రదేశ్ (65), ఛత్తీస్‌గఢ్(48),బీహార్(47),ఒడిశా(41),సిక్కిం(33),పంజాబ్(33),తెలంగాణ(11),జార్ఖండ్ (10), పుదుచ్చేరి(10),జమ్ము కశ్మీర్‌లో తొమ్మిది, అస్సాం, గోవా రాష్ట్రాల్లో ఆరు చొప్పున, ఛండీగఢ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో మూడు చొప్పున, హిమాచల్ ప్రదేశ్‌లో రెండు కేసులు, మణిపూర్, త్రిపుర రాష్ట్రాల్లో ఒక్కో కేసు యాక్టివ్‌గా ఉంది.




## పొదిలిలో వైఎస్ జగన్‌కు నిరసన సెగ

ప్రకాశం జిల్లా: వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రకాశం జిల్లా పొదిలి పర్యటనకు వెళ్లారు. పొగాకు వేలం కేంద్రం వద్ద రైతులను పరామర్శించి వారితో మాట్లాడేందుకు అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జగన్‌కు నిరసన సెగ తగిలింది. సాక్షి టీవీలో అమరావతి మహిళలను కించపరుస్తూ డిబేట్ నిర్వహించడంపై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పొదిలిలో అడుగడుగునా నల్ల బెలూన్లు, ఫ్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. మహిళలకు జగన్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళలపై వైసీపీ మూకలు రాళ్లు, చెప్పులు విసిరారు. ఈ సందర్భంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న ఓ కానిస్టేబుల్‌కు తీవ్రగాయాలు అయ్యాయి. కాగా, బుధవారం ఉదయం తాడేపల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరిన జగన్ 11 గంటలకు పొదిలి చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా పొగాకు బోర్డు కార్యాలయానికి వెళ్లారు. కాగా, రాష్ట్ర రాజధాని అమరావతి మహిళల పట్ల నీచంగా మాట్లాడిన సాక్షి ఛానల్, పేపర్‌ను మూసివేయించాలంటూ బుధవారం నాడు తెలుగుదేశం పార్టీ మహిళలు నల్లబెలూన్లతో భారీ నిరసన ర్యాలీ చేశారు. అనంతరం కందులాపురం సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందచేశారు. టీడీపీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తోట మహాలక్ష్మి, జడ్పీటీసీ సభ్యులు కొత్తపల్లి జ్యోతి మాట్లాడుతూ సాక్షి ఛానల్ రిపోర్టర్ కొమ్మినేని, జర్నలిస్టు కృష్ణంరాజుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కేసీఆర్ కుటుంబంపై రేవంత్ కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, జూన్ 11: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన ముగిసింది. కొత్త మంత్రులపై శాఖల కేటాయింపుపై సీఎం స్పష్టత ఇచ్చారు. తన దగ్గర ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇస్తానని చెప్పారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో కొన్ని నెలల వరకు మంత్రి పదవులు ఇవ్వలేదని, ఇచ్చినప్పటికీ శాఖలను కేటాయించలేదన్నారు. తాను మాత్రం రెండు మూడు రోజులకే శాఖలను కేటాయించినట్లు చెప్పారు.అలాగే కేసీఆర్ కుటుంబంపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రువులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని కామెంట్స్ చేశారు. కులగణన సమయంలో కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కిషన్ రెడ్డి అందరి నివాసాలకు ప్రత్యేకంగా వెళ్లి వివరాలు స్వీకరించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రత్యేకంగా సూచించినట్లు తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి, హరీష్ రావు సర్వేలో వివరాలు పంచుకోలేదన్నారు. కాళేశ్వరంలో ఏం జరిగింది, కాళేశ్వరంపై తనకు ఉన్న అభిప్రాయాలను రెండు మూడు రోజుల్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు.

## రాళ్ల దాడి చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షిస్తాం



అమరావతి: మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రినారా లోకేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లా పొదిలిలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళలు, డ్యూటీలో ఉన్న పోలీసులపై వైసీపీ సైకోలు దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.మహిళలు, పోలీసుల పై రాళ్ల దాడి చేసిన దుర్మా ర్గులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. జగన్ మోహన్ రెడ్డి మొన్న తెనాలి గంజాయి బ్యాచ్ రౌడీషీటర్లకు ఓదార్పు యాత్ర చేశారని మండిపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారు.ఇప్పుడేమో తల్లిలా గౌరవిం చాల్సిన మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన వారికి మద్దతుగా నిలుస్తున్నారంటూ మంత్రి లోకేష్‌దుయ్యబట్టారు. జగన్‌తన తల్లిని, చెల్లిని మెడపట్టి బయటకు గెంటేశా రని, అలాగే వారిని కోర్టుకు ఈడ్చారని ఫైర్ అయ్యారు. సొంత చెల్లి పుట్టుకపై దుష్ప్రచారం చేయించిన మీరు మహిళలను గౌరవిస్తారని ఆశించడంఅత్యాశలేననిలోకేశ్ విమ ర్శిం చారు. మహిళలపై వైసీపీ నేతలు మాట్లాడుతు న్న మాటలకు, పొదిలిలో మహిళలపై చేసిన దాడికి జగన్‌రెడ్డి బేషరతుగాక్షమాపణలు చెప్పాలని మంత్రినారాలోకేష్ డిమాండ్ చేశారు.

## మీదివేముల గ్రామంలోని బోయ రమేష్ నాయుడు హత్య కేసులోని ముద్దాయిలు అరెస్టు

### నలుగురు అరెస్టు, ఒక బైకు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం

### కర్నూలు ఇంచార్జి డిఎస్పి కె . శ్రీనివాసాచారి



కర్నూలు, జూన్ 11 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా ఓర్వకల్లు పోలీసు స్టేషన్ పరిధిలో మీదివేముల గ్రామస్తుడు బోయ రమేష్ నాయుడు(48) ఈ నెల 5వతేదినాడు రాత్రి సుమారు 9.40 గంటల సమయంలో నన్నూరు గ్రామం నుండి మీదివేముల గ్రామానికి తన హోండా ఆక్టివా మోటార్ సైకిల్ పైన వెళుతూ ఉండగా దారిలో రచన గ్రీన్ టౌన్-1 వెంచర్ ఎదురుగా అతన్ని అడ్డుకొని బీరు సీసాలతో కొట్టి పక్కన ఉన్న పొలంలో పడేసి పెద్ద బండ రాళ్ళతో తలపైన కొట్టి హత్య చేశారాని కర్నూలు ఇంచార్జి డీఎస్పీ శ్రీనివాస్ ఆచారి తెలిపారు. బుధవారం కర్నూలు రూరల్ పోలీసెషన్లో డీఎస్పీ విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. అతని భార్య బోయ లక్ష్మి దేవి ఇచ్చిన ఫిర్యాదు పైన 6 వ తేదినాడు ఓర్వకల్లు పోలీసు స్టేషన్ లో మీదివేముల గ్రామస్తులు 1) మేడం రామాంజనేయులు, 2) మేడం తిరుపాలు, 3) బోయ బుగ్గరాముడు బ/నీ వెంగన్న, 4) మేడం నాయుడు బ/నీ తిరుపాలు, 5) మేడం రాజు, బ/నీ ఆంజనేయులు, 6) మేడం శ్రీనివాసులు బ/నీ నాగన్నల పైన కేసు నమోదు చేయడం జరిగినది. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశములతో కర్నూలు ఇంచార్జి డీఎస్పీ శ్రీనివాసాచారి ఆద్వర్యంలో కర్నూలు రూరల్ సర్కిల్ సీఐ ఎం.చంద్రబాబు నాయుడు సాంకేతిక పరిజ్ఞానం మరియు సీసీ కెమెరాలను ఆధారంగా చేసుకొని విచారణ చేసి పరారీలో ఉన్న ముద్దాయిల గురించి రాబడిన సమాచారంతో సి.ఐ, ఓర్వకల్లు యస్.ఐ. యు.సునిల్ కుమార్ రెడ్డి సిబ్బందితో కలసి వెళ్ళి బుధవారం మధ్యాహ్నం 1 గంటకు ఓర్వకల్లు మండలం మీదివేముల గ్రామం శివారులో కొత్త మిద్దె బావి వద్ద ముద్దాయిలు మేడం రామాంజనేయులు, మేడం తిరుపాలు, మేడం శ్రీనివాసులు, మేడమ్ రామకృష్ణ ఏ ఎర్రోడు అందరిదీ మీదివేముల గ్రామము, ఓర్వకల్లు మండలము లను అరెస్టు చేసినారు. మేడం రామాంజనేయులు తనకు రాజకీయంగా బోయ రమేష్ నాయుడు అడ్డం వస్తున్నాడు అని, తమ బందువులు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములు ఏపీ ఐ ఐ సి వారు తీసుకొనగా దానికి డబ్బులు రాకుండా అడ్డుపడినారు అని కోపంతో తన స్వంత చిన్నాయనలు అయిన మేడం తిరుపాలు, మేడం శ్రీనివాసులు మరియు శ్రీనివాసులు చిన్న కొడుకు మేడం రామక్రిష్ణల సహకారంతో ఒంటరిగా వస్తున్న రమేష్ నాయుడిని అడ్డుకొని, బీరు సీసాతో ముఖం పైన కొట్టి, తరువాత పొలం గట్టున ఉన్న పెద్ద బండ రాళ్ళతో రామాంజనేయులు మరియు రామక్రిష్ణలు కొట్టి చంపినాము అని, తిరుపాలు శ్రీనివాసులు రోడ్డు పైన నిలబడి వారికి కాపలాగా ఉన్నారు అని తమ నేరము ఒప్పుకొన్నారు. గతంలో కూడా మేడం రామాంజనేయులు 2015లో మృతుడు రమేష్ నాయుడి పైన దాడి చేసినాడు ఆ కేసులో వారు రాజీ కావడం జరిగినది. మేడం తిరుపాలు 1994లో జరిగిన రాముడు హత్య కేసులో ముద్దాయి అని హైకోర్టు అతనికి జీవిత ఖైదు విదించడంతో 2001 నుండి 2009 వరకు జైలు శిక్ష అనుభవించి క్షమాభిక్ష పైన విడుదలైనాడు. రమేష్ నాయుడి హత్య కేసులో మిగిలిన ముద్దాయిల పాత్ర గురించి కూలంకశంగా విచారించి వారి పైన చట్ట ప్రకారం తగిన చర్య తీసుకొనబడును. ఈ కేసును త్వరితగతిన విచారణ చేసి ముద్దాయిలను అరెస్టు చేసిన సీఐ ఎం.చంద్రబాబు నాయుడుని, ఓర్వకల్లు ఎస్ ఐ యు.సునిల్ కుమార్ రెడ్డి మరియు వారి సిబ్బంది హ్ సి జి.ప్రతాప్ కుమార్, ఆర్.సుబ్బరాయుడు, పీసీలు కిరణ్, సమీర్, రవీంద్ర సింగ్ లను కర్నూలు ఇంచార్జీ డీఎస్పీ శ్రీనివాసాచారి అభినందించినారు.

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు

## కూటమి ప్రభుత్వం రైతు పక్ష పాత ప్రభుత్వం

### రైతులు సుభిక్షంగా ఉండాలంటూ, రైతులందరికి ఏరువాక శుభాకాంక్షలు తెలిపిన మంత్రి నిమ్మల రామానాయుడు





కర్నూలు, జూన్ 11 (శ్రీచక్ర): కూటమి ప్రభుత్వం రైతు పక్ష పాత ప్రభుత్వం అని రైతులు సుభిక్షంగా ఉండాలంటూ మంత్రి నిమ్మల రామానాయుడు రైతులందరికి ఏరువాక శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం కల్లూరు మండలం తడకన పల్లె గ్రామంలో ఏరువాక కార్యక్రమం లో పాల్గొని పొలం దున్ని, మంత్రి నిమ్మల రామానాయుడు ఉల్లి విత్తనాలు చల్లారు..ఈ కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, కలెక్టర్ రంజిత్ బాషా పాల్గొన్నారు.ఈసందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ పవిత్రమైన దినంఅయినఏరువాకపౌర్ణమిరోజునరైతులువ్యవసాయాన్ని ప్రారంభించుకుని, పంటలు సుభిక్షంగా పండించుకోవాలని ఆకాంక్షించారు.. 2014-2019కాలంలో తెలుగుదేశంప్రభుత్వం రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ కల్పించి, వ్యవసాయ పనిముట్ల పై 50% సబ్సిడీ ఇచ్చి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు. సాయిల్ హెల్త్ కార్డ్స్ ఇప్పించి ముఖ్యమంత్రి పెద్ద ఎత్తున రైతులకు మంచి చేసే చర్యలు చేపట్టారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్నారా చంద్రబాబు నాయుడు ప్రత్యక్షంగా ఏరువాక కార్యక్రమంలో పాల్గొని, పొలం బాట పట్టారని, అప్పుడు వ్యవసాయం అంటే పండుగలాగా జరిగేదని తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాయలసీమ లోని రైతాంగానికి , వ్యవసాయానికి ఒక ఊపు ని ఇచ్చిఅన్ని విధాల సహాయం అందించి రైతే రాజు , రైతే దేశానికి వెన్నెముక లాగా ఉండే విధంగా కూటమి చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు. అదేవిధంగా ఇరిగేషన్ కు ఇప్పుడు పెద్ద ఎత్తున ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పంట కాలువల లో, ప్రాజెక్టుల లో ఒక తట్ట మట్టిని కూడా తీయించలేదని తెలిపారు. గత తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రాజెక్టులు నిర్మించినప్పటికీ, వాటికి మెయింటెనెన్స్ పనుల కు గత ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని తెలిపారు. రాష్ట్రం అన్ని విధాల సుభిక్షంగా ఉండాలన్న ఆశయంతో కూటమి ప్రభుత్వంలో పనిచేస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

## కర్నూలు జిల్లా ఇంచార్జ్ మంత్రిని కలిసిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, జూన్ 11 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడుని కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కర్నూలు ప్రభుత్వ అతిథిగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బుధవారం ఇంచార్జ్ మంత్రికి ఎస్పీ పూల మొక్కను అందజేశారు.

## తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా పకడ్బందీ చర్యలు

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

కర్నూలు, జూన్ 11(శ్రీచక్ర): నగరపాలక సంస్థలో పనిచేసే నాన్-పబ్లిక్ హెల్త్ వర్కర్లు వేతనాల పెంపు విషయమై, విధులను బహిష్కరించి సమ్మెలోకి వెళ్ళిన నేపథ్యంలో, నగరంలో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తాగునీటి సరఫరా విభాగం సిబ్బంది ఈ నెల 10వ తేదీ నుండి సమ్మెలోకి వెళ్ళారని, అయినప్పటికీ ప్రజలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అయితే పైప్‌లైన్ జంక్షన్ల వద్ద వాల్ తిప్పితే ఏయే ప్రాంతానికి నీళ్ళు వెళ్తాయో అనేది ప్రత్యా మ్నాయ సిబ్బందికి సరైన అవగాహన లేక కాస్తా ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. సాధ్య మైనంత మెరుగ్గా తాగునీటి సరఫరా కు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు నగరపాలకకు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.



**కర్నూలు జిల్లాలో వివిధ శాఖల ద్వారా 2 294 పనులు చేపట్టేందుకు రూ. 2014 కోట్లు మంజూరు**

**రూ.80 వేల కోట్లతో పోలవరం బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం**

**పోలవరం బనకచర్ల ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమ సస్యశ్యామలం**

**జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**









కర్నూలు, జూన్ 11 (శ్రీచక్ర): అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందిస్తోందని జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్టజల వనరులశాఖమంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. బుధవారం కల్లూరు మండలం తడకనపల్లె గ్రామంలో రూ.678.50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, రూ. 141 లక్షల రూపాయల వ్యయంతో కర్నూలు - అనుగొండ రోడ్డు నుండి దొడ్డిపాడు వరకు నిర్మించిన తారురోడ్డు, రూ. 2250.00 లక్షలు అంచనా వ్యయంతో రెండు వరసల రహదారిగా వెడల్పు చేసి నిర్మించిన నన్నూరు - చిన్నటేకూరు - కె.నాగలాపురం -గూడూరు -సి.బెలగళ్ - ఎమ్మిగనూరు రోడ్ ప్రారంభం, రూ.40 లక్షల రూపాయల వ్యయంతో ఎన్ హెచ్ 40 నుండి నన్నూరు ఎస్సీ కాలనీ చర్చి వరకు చేపట్టనున్న బీటీ రోడ్డు పునర్నిర్మాణం పనులకు జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత , జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే కాకుండా యావత్తు భారతదేశానికి ఒక స్ఫూర్తిదాయకంగా తడకనపల్లి గ్రామం నిలిచిందన్నారు. అని అటువంటి గ్రామంలో ఈరోజు ఈ కార్యక్రమం నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు... కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే ఒక వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. జిల్లాలో అభివృద్ధిలో భాగంగా ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, ౦ఖఇచిఎఆఅ, ఆర్ డబ్ల్యూ ఎస్ తదితర శాఖలద్వారా10నెలల కాలంలోనే 2 294 పనులు చేపట్టేందుకు రూ. 2014 కోట్లు మంజూరు చేశామన్నారు.. ఇందులో కొన్ని పూర్తయ్యాయని, మరికొన్ని పురోగతిలో ఉన్నాయని మంత్రి తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా 9 వేల 718 ఎకరాలు సేకరించి ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ ను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ఓ/స జైరాజ్ ఇస్పాత్ లిమిటెడ్ కంపెనీ 413.19 ఎకరాల్లో రూ.2938 కోట్ల పెట్టుబడితో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు.. అలాగే 300 ఎకరాలలో డ్రోన్ కార్పొరేషన్, 1002.36 ఎకరాలలో పీపుల్ టెక్ కంపెనీ ద్వారా సెమీ కండక్టర్, బ్యాటరీ పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. రూ.320 కోట్లతో జియో మైసూర్ గోల్డ్ మైనింగ్ పరిశ్రమ ఏర్పాటు అవుతోందన్నారు.. రూ. 11 కోట్లతో టమాటో ప్రాసెసింగ్ యూనిట్ 77 ఎకరాల్లో ఎమ్మిగనూరు లో మెగా టెక్స్టైల్స్ పార్కు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముచ్చుమర్రి నుండి ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ కు రూ.428 కోట్ల రూపాయలతో నీటి సరఫరా కోసం పైప్ లైన్ పనులు త్వరలో పూర్తి కానున్నాయన్నారు.. గ్రీన్ కో కంపెనీ ద్వారా 1680 మెగా వాట్ల సామర్థ్యం కలిగిన పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ త్వరలో ప్రారంభం కానుందన్నారు. 10 నెలల కాలంలోనే 7 వేల హెక్టార్లలో డ్రిప్ ఇరిగేషన్ లక్ష్యం కాగా, ప 5 వేల 653 హెక్టార్లలో డ్రిప్ ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. హంద్రీ నీవా ప్రాజెక్టు కు బడ్జెట్ లో రూ.3 800 కోట్లు రూపాయలు కేటాయింపు చేశామంటే, రాయలసీమకు అందులోనూ కర్నూలు జిల్లాకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత ఇందుకు నిదర్శనం అన్నారు...రాయలసీమ జిల్లాలకు హంద్రీనీవా ఒక జీవనాడి లాంటిదన్నారు.. అటువంటి హంద్రీనీవాకు గత 5 సంవత్సరాల ప్రభుత్వ పాలనలో ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదన్నారు.. మోటర్లకు సంబంధించినటువంటి కరెంట్ బిల్లులు కూడా గత ప్రభుత్వం చెల్లించలేదన్నారు.. మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మల్యాల దగ్గర నుండి చిట్ట చివరి ప్రాంతం వరకు కూడా పెద్ద ఎత్తున పనులు జరుగుతున్నాయన్నారు.. అభివృద్ధి కార్యక్రమాలే కాకుండా సంక్షేమ కార్యక్రమాలు కూడా చేపడుతున్నామన్నారు.. ఆస్తి హక్కు కల్పించి మహిళల అభివృద్ధికి ఎన్టీఆర్ కృషి చేశారని, అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాల ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక సాధికారతకు నాంది పలికారన్నారు..మహిళల కోసం గతంలో దీపం పథకం గ్యాస్ కనెక్షన్లు ఇప్పించాలని, ఇపుడు దీపం 2 పథకం ద్వారా సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్ లు ఉచితంగా అందిస్తున్నారన్నారు...విద్య, ఉద్యోగ విషయాల్లో కూడా ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నది ముఖ్యమంత్రి ఆలోచన అని అన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 3 వేల నుండి 4 వేల రూపాయలకు పెన్షన్ పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి నెల మొదటి తేదీన వివిధ రకాలైన పెన్షన్ లను రూ.4 వేలు, రూ.6 వేలు, రూ. 10 వేలు, రూ.15 వేల పెన్షన్ లను లబ్ధిదారుల గడప వద్దకే వెళ్ళి అందజేయడం జరుగుతోందన్నారు. అన్న క్యాంటీన్లను రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందన్నారు.. డీఎస్సీ ద్వారా 16 వేల పోస్టులను భర్తీ చేస్తుంటే అందులో 30 శాతం పోస్టు కర్నూలు జిల్లాలోనే భర్తీ అవుతున్నాయన్నారు.. గుంతలు లేని రోడ్ల నిర్మాణాలు, అమరావతి రాజధాని నిర్మాణం, సంక్షేమ కార్యక్రమాల అమలు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, 80 వేల కోట్ల రూపాయలతో పోలవరం బనకచర్ల నిర్మాణం చేయడం జరుగుతోందని, పోలవరం బనకచర్ల ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని మంత్రి తెలిపారు. తల్లికి వందనం కార్యక్రమం కింద ఎంతమంది బిడ్డలు ఉంటే అంతమందికి కూడా ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు చొప్పున ఈ జూన్ నెలలోనే తల్లికి వందనం పథకాన్ని అమలు చేసి మీ అకౌంట్ ఖాతాలో జమ చేయనున్నామన్నారు.. సుఖీభవ కింద 20 వేల రూపాయలు రైతు సాయం కూడా ఈ నెలలోనే ప్రారంభిస్తామన్నారు. పాణ్యం శాసనసభ్యులు, సర్పంచ్ చెప్పిన సమస్యలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు..

## వైయస్ఆర్ సీపీ గొనెగండ్ల మండల నూతన కార్యాలయం ప్రారంభం,





గోనెగండ్ల, జూన్ ,11 (శ్రీ చక్ర): గోనెగండ్ల మండల కేంద్రంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని గోనెగండ్ల మండల వైసీపీ కన్వీనర్ కె.వి. కృష్ణ రెడ్డి ప్రారంభించారు. వైసిపి పార్టీ బలోపేతం, కార్యకర్తల సమన్వయాన్ని మెరుగుపరచాలనే సదుద్దేశంతోనే వైసీపీ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, సీనియర్ వైసిపి కార్యకర్తలు, యువజన విభాగం కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ భావజాలాన్ని ప్రజల మధ్యకు తీసుకెళ్లే విధంగా ఈ కార్యాలయం కేంద్రబిందువుగా పనిచేస్తుందని వైసీపీ సీనియర్ ముఖ్య నేతలు, కార్యకర్తలు తెలిపారు.

## ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు




మంత్రాలయం, జూన్ 11 (శ్రీచక్ర) : నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో ఏరువాక పౌర్ణమి వేడుకలు బుధవారం రైతులు, గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా, గ్రామంలో కొలువు తీరిన మంచాలమ్మ, సుంకలమ్మ, మారెమ్మ తదితర దేవతా మూర్తులకు ఆలయాల పూజారులు ప్రత్యేక పూజలు చేసి హారతి ఇచ్చారు. గ్రామస్తులు ఉదయం నుంచి పిండి వంటలు చేసి అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. రైతులు వృషభాలను తుంగభద్ర నది లో స్నానాలు చేయించి వివిధ రకాల రంగుల ను వేసి సుందరంగా అలంకరించారు. వృషభాల పరుగు పందెం..ఏరువాక పౌర్ణమి సందర్భంగా సాయంత్రం గ్రామ చావిడిలోసర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య , టీడీపీ మండలాధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి , పూజారి వ్యాసరాజ్ స్వామి , ఆధ్వర్యంలో వృషభాల పరుగు పందెం కార్యక్రమం నిర్వహించారు. ఈ పరుగు పందెంలో రాఘవేంద్ర స్వామి మఠానికి చెందిన వృషభాలు గెలుపొందాయి. ఎద్దుల పరుగు పందెంలో ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. అలాగే ఏరువాక పండగ సంబరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంత్రాలయం ఎస్ఐ శివాంజుల్ అధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.అలాగే మండలం లోని మాలపల్లి, పి తాండ, సుంకేశ్వరి, చెట్నిపల్లి, వగరూరు, తిమ్మాపురం, సూగురు తదితరులు గ్రామాలలో రైతులు, గ్రామస్తులు ఏరువాక పౌర్ణమి వేడుకలు ఘనంగా జరుపుకుని సంబరాలు జరుపుకొని , వృషబాల పరుగు పందెం కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్ర మంలో పెద్దలు,టీడీపీ , వైకాపా నాయకులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య ను పరామర్శించిన టీడీపీ ఇన్చార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి

మంత్రాలయం , జూన్ 11, (శ్రీచక్ర) :వైసీపీ నాయకులు దాడిలో గాయపడిన టీడీపీ నేత ,మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య ను మంత్రాలయం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్రరెడ్డి , బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జి విష్ణువర్ధన్ రెడ్డి తో కలిసి బుధవారం వారి స్వగృహంలో పరామర్శించారు. దాడి జరిగిన ఘటన పై అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని , తెలుగు దేశం పార్టీ మా కుటుంబం ఎల్లప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నాయకులు పల్లెపాడు రామిరెడ్డి , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాగంటి పల్లె గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మ తల్లి దేవర కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి





బనగానపల్లె, జూన్ 11(శ్రీచక్ర): నంద్యాల జిల్లాలోని బనగానపల్లె నియోజకవర్గం యాగంటి పల్లె గ్రామంలో జరుగుతున్న "శ్రీ పెద్దమ్మ తల్లి దేవర మహోత్సవం"లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న అనంతరం వారి ఆతిథ్యం స్వీకరించిన వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా నేటి యువతరం ముందుకు సాగాలి

ఆత్మకూరు: నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్ సూచనల మేరకు శ్రీశైలం సీఐ జి. ప్రసాదరావు సిబ్బంది కర్నూలు లీగల్ సెల్ ఎస్ ఐ సృజన్ కుమార్ శ్రీశైలంలో డ్రగ్స్ నివారణ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా శ్రీశైలం దేవస్థానం ఏవో శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో స్థానిక ప్రజలు యువకులు, ఆటో డ్రైవర్లు, జీప్ డ్రైవర్లు పాల్గొనడం జరిగింది. సమావేశంలో సీఐ జి.ప్రసాదరావు మాట్లాడుతూ డ్రగ్స్ సమస్య నేడు కేవలం ఒక ప్రాంతానికో, రాష్ట్రానికి పరిమితం అయిన సమస్య కాదు. ప్రపంచంలో ఏ చిన్న ప్రాంతంలో నైనా ఉన్న సమస్యల్లో అతి ప్రధానమైంది. ఈ డ్రగ్స్ వ్యసనాల బారినపడుతున్న వారు తమ అమూల్యమైన ఉజ్వల జీవితాలను నాశనం చేసుకోవడమే కాకుండా వారి కుటుంబాలను, మొత్తం సమాజాన్నీ సమస్యల లోకి నెట్టేస్తున్నారు. డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా నేటి యువతరం, విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. రాష్ట్రంలో గంజాయి ఇతర మాదకద్రవ్యాల నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ లీగల్ సెల్ స్థాపించబడిందన్నారు. డ్రగ్స్ నివారణ టోల్ ఫ్రీ నెంబర్ 1972. డ్రగ్స్ ఎవరైనా రవాణా చేసిన అమ్మిన వారు ఎన్ డిపిసి యాక్ట్ ప్రకారం శిక్షించబడతారన్నారు.

## అంద్రంగి డ్రైన్ మెయింటెనెన్స్ పనులకు శ్రీకారం





కాజులూరు, జూన్ 11(శ్రీచక్ర)కాజులూరు మండల పరిధిలో మేజర్ డ్రైన్ అయిన అంద్రంగి డ్రైన్ పనులకు నేతలు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రిసత్యం ,గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ లు అంద్రంగి డ్రైయిన్ మెయింటినెన్స్ పనులకు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు, తొలుత కాజులూరు మండలం దుగ్గదుర్రు గ్రామంలో సర్ అర్దర్ కాటన్ దొర విగ్రహనికి పూలమాలలు వేసి అనంతరం కాజులూరు సమీపంలో గల అంద్రంగి డ్రైన్ కాలువ పనులుకు ఉపయోగించే క్రైనుకి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. సుమారు 19 కిలోమీటర్ల పోవు గల ఈ డ్రైన్ పనులు ప్రారంభంతో రానున్న కాలంలో రైతులకు చెందిన పోలాల్లో వృదా నీరు సునాయాసంగా ఈ డ్రైన్ లోకి దిగి ఏవిధమైన ఇబ్బందులు పడకుండా ఉపయోగం పడనుంది.ఈ కార్యక్రమంలో డిసి చైర్మలు లకాని కృష్ణ చైతన్య, దాట్ల విజయగోపాల్ రాజు, కూటమి పార్టీలకు చెందిన పలువురు నాయకులు, నీటి సంఘాల అధ్యక్షులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ పెన్షన్లు తొలగిస్తే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి సిద్ధం

### దివ్యాంగ హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి



రామచంద్రపురం, జూన్ 11( శ్రీచక్ర)దివ్యాంగ పెన్షన్లు తొలిగిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపట్టడానికైనా వెనుకాడబోమని దివ్యాంగ హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు హెచ్చరించారు. ఈమేరకు బుదవారం రామచంద్రపుర పట్టణంలో గల చేలికాని రామారావు భవనం వద్ద ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల దివ్యాంగుల హక్కుల వేదిక అధ్యక్షుడు పలివెల రాజు ఆధ్వర్యంలో దివ్యాంగుల ఆత్మగౌరవ సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన. దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు హాజరై మాట్లాడుతూ దివ్యాంగుల పెన్షన్ల తనిఖీ పేరుతో కూటమి ప్రభుత్వం దివ్యాంగ పెన్షన్లు రద్దు చేయడానికి కుట్ర పన్నుతుందని. దివ్యాంగ పెన్షన్లు తొలగిస్తే దివ్యాంగుల హక్కుల వేదిక ఆధ్వర్యంలో అమరావతి ముట్టడిస్తామని దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దివ్యాంగ బ్యాక్లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని. దివ్యాంగులకు ఆరోగ్య భీమా ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ పథకం అమలు చేయాలన్నారు. దివ్యాంగుల సహాయ సంచాలకుల కార్యాలయం అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఏర్పాటు చేసి దివ్యాంగుల సహాయ సంచాలకులను నియమించాలని కోరారు .దివ్యాంగులకు 35 కేజీల బియ్యం అందజేసే అంత్యోదయ కార్డులను మంజూరు చేయాలని, దివ్యాంగులకు మూడు చక్రాల మోటార్ సైకిల్ వాహనాలు వెంటనే పంపిణీ చేయాలని ,ఇంటి స్థలాలు ,రిజర్వేషన్ ప్రకారం వర్తింప చేయాలని. కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగాలలో దివ్యాంగులకు నాలుగు శాతం రిజర్వేషన్ అమలు చేయాలనిఆయన డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఓఎచ్ ఎంప్లాయిస్ చేసి చైర్మన్ సూరంపూడి మాణిక్యాలరావు. దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ కార్యదర్శి ముత్యాల పోసికుమార్. రామచంద్రాపురం డివిజన్ మహిళా అధ్యక్షురాలు బంటు సత్య. దివ్యాంగుల హక్కుల వేదిక లీగల్ సెల్ కన్వీనర్ దోమ్మలపాటి సత్యనారాయణ. ఈత సూరిబాబు. కాదా శ్రీను. టైలర్ శ్రీను నాగరత్నం. నాగలక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.

## హసన్ బాధలో మొక్కలు నాటిన బిజెపి శ్రేణులు




రామచంద్రపురం, జూన్ 11( శ్రీచక్ర)ప్రధాని మోడీ సుపరిపాలనకు 11 సంవత్సరములు పూర్తయిన సందర్భంగా వికసిత భారత్ స్ఫూర్తితో స్వచ్ఛ-భారత్, పర్యావరణ పరిరక్షణలో భాగంగా రామచంద్రపురం మండలం ఆశింపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు మొక్కలు నాటారు.ఈసదర్బంగా సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, మొక్కలు నాటి ,తోటి బిజెపి కార్యకర్తలుతో సైతం దగ్గరుండి మొక్కలు నాటించారు.ఈ ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ గా మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని ప్రతి ఒక్కరు తమ తమ గృహనివాస పరిసరాల్లో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి అని ఈ సందర్భంగా సూచించారు.

# విద్యుత్ ఘాతానికి గురైన భాధితునికి చేయూత

## ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి అన్నమయ్య జిల్లా మహిళా విభాగం వైస్ చైర్మన్ సి. ఎస్. సౌభాగ్య





రాజంపేట, జూన్ 11 (శ్రీచక్ర): అన్నమయ్య జిల్లా ఓబుళవారి పల్లి మండలం ఎస్టీ కాలనీకి చెందిన మునెయ్య అనే వ్యక్తి కొన్ని రోజుల క్రితం విద్యుత్ ఘాతానికి గురై కుడి చెయ్యి, కాలి వేలు తొలగించడం జరిగింది. విషయం తెలుసుకున్న సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అన్నమయ్య జిల్లా మహిళా విభాగం వైస్ చైర్మన్ సి. ఎస్. సౌభాగ్య వెంటనే స్పందించి జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు మునెయ్య కుటుంబానికి అండగా నిలిచి వారి జీవనానికి కావాల్సిన సామాగ్రి అందచేశారు. ఈ సందర్భంగా సౌభాగ్య మాట్లాడుతూ తమ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ మానవతా మరియు సేవా భావంతో ఎంతోమందికి పలు రకాల సామాజిక సేవా కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. ఆయన అడుగుజాడల్లో తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా ఆదర్శంగా తీసుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అనందంగా ఉందన్నారు. తాము ముందు ముందు ఇంకా సామాజిక సేవా కార్యక్రమాలు చేసేందుకు సిద్దంగా ఉన్నామని ఆమె అన్నారు. నేడు మునెయ్య కుటుంబానికి తాము అండగా నిలిచి సహాయం చేసినందుకు తమ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ అభినందనలు తెలిపారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాది రైతు ప్రభుత్వం

## 80 లక్షలతో రైతుబజార్ ప్రారభం : కార్మిక శాఖ మంత్రి సుభాష్










రామచంద్రపురం, జూన్ 11( శ్రీచక్ర) రామచంద్రపురం పురపాలక ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న రైతు బజార్ రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సుభాష్ కృషితో ప్రారంభానికి నోచుకుంది. పురపాలక సంఘ నిధులు రూ. 80 లక్షలతో నిర్మించిన రైతు బజార్ ను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అధికారులు,కూటమి నాయకులతో కలిసి బుధవారం సాయంత్రం ప్రారంభించారు. రైతులు పండించిన పంటలు నేరుగా రైతు బజార్లో అమ్ముకునేందుకు వీలుగా పురపాలక సంఘం రూ.80 లక్షల రూపాయలతో 25 షాపులు నిర్మించారు. ఇటీవల మంత్రి సుభాష్ పలు పర్యాయాలు రైతు బజార్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను మంత్రి సుభాష్ ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రైతే రాజు అనే నిదానంతో తమ ప్రభుత్వం అన్నదాతకు అండగా పనిచేస్తుందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద 4500 కోట్ల నిధులు కేటాయించామన్నారు. అలాగే వ్యవసాయ రంగానికి బడ్జెట్లో రూ.8, 856 కోట్లు కేటాయించి రైతుల పక్షపాతిగా నిలిచామన్నారు. రామచంద్రపురం నియోజకవర్గాన్ని గత ఏడాది కాలంలో సుమారు రూ. 125 కోట్లుతో అభివృద్ధి చేశామన్నారు. ప్రభుత్వ హామీలైన సూపర్ సిక్స్ పథకాలన్నీ ఏడాదిలోనే అమర చేసిన ఘనత కూటమి ప్రభుత్వాన్నిదే అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పి 4 ద్వారా 40 కుటుంబాలను దత్తత తీసుకొని నిరుపేదలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నియోజవర్గంలో హృదయ సంబంధ వ్యాధితో బాధపడుతున్న వారికి తక్షణం అత్యవసర వైద్య సేవలు అందేలా మూడు ప్రత్యేక బస్సులు త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అఖిల, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, డి ఎస్ ఓ ఉదయభాస్కర్, జిల్లా మార్కెటింగ్ అధికారి కె విశాలాక్షి, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, డి ఈ మార్కెటింగ్, మున్సిపల్ డి ఇ శ్రీకాంత్, టిపిఓ వాసంశెట్టి శేషగిరి, మార్కెట్ యార్డ్ సెక్రెటరీ వాసుదేవరావు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి ప్రభుత్వాసుపత్రిలో దారుణం.. పోలీసులు రంగ ప్రవేశం

నెల్లూరు, జూన్ 11: ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి ప్రభుత్వాసుపత్రిలో దారుణం చోటు చేసుకుంది. వైద్య చికిత్స కోసం వచ్చిన చిన్నారి పట్ల డాక్టర్ ప్రశాంత్ అసభ్యంగా ప్రవర్తించారు. దీంతో చిన్నారి తల్లిదండ్రులతోపాటు బంధువులు ఆవేశంతో డాక్టర్ ప్రశాంత్‌పై దాడికి యత్నించారు. ఈ దాడిని పోలీసులు అడ్డుకున్నారు. ఆ క్రమంలో డాక్టర్ ప్రశాంత్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చిన్నారికీ ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో బాగా నిరసించిపోయింది. ఈ నేపథ్యంలో ఆ పాపను తల్లిదండ్రులు ఉదయగిరిలోని ప్రభుత్వాసుపత్రికి తీసుకు వచ్చారు. చిన్నారికి చికిత్స అందించే క్రమంలో డాక్టర్ ప్రశాంత్ అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ విషయాన్ని అక్కడే ఉన్న బాలిక తల్లిదండ్రులు, బంధువులు గుర్తించారు. అతడి వ్యవహారంపై వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే పోలీసులు వచ్చే లోపు.. డాక్టర్ ప్రశాంత్‌తో చిన్నారి తరఫు బంధువులు వాగ్వివాదానికి దిగారు. దీంతో ఆసుపత్రిలో వాతావరణం ఉద్రిక్తంగా మారింది. డాక్టర్‌పై వారంతా ముకుమ్మడిగా దాడి చేసేందుకు ప్రయత్నించారు. ఇంతలో పోలీసులు అక్కడికి చేరుకుని డాక్టర్ ప్రశాంత్‌పై కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేపట్టారు.మరోవైపు అనంతపురంలోఇటీవల ఒక యువతిని దారుణంగా హత్య చేశారు. అదే జిల్లాలో ఎనిమిదో? తరగతి చదువుతోన్న బాలికపై గత రెండేళ్లుగా సామూహికంగా లైంగిక దాడికి పలువురు వ్యక్తులు పాల్పడ్డారు. వారిలో ఆరుగురిని ఇప్పటికే పోలీసులు అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్నారు. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ రెండు ఘటనలపై ఇప్పటికే పోలీసులు ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఘటనలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఆడపిల్లలపై చెయి వెయ్యాలంటే భయపడే పరిస్థితి రాష్ట్రంలో ఉండాలని పోలీసులు అధికారులకు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆదేశించారు





## బీసీలను చిన్న చూపు చూస్తే సహించేది లేదంటూ మాధవరావు దేశాయిపై టిడిపి నేతలు ఆగ్రహం,



ఎమ్మిగనూరు ,జూన్ ,11( శ్రీ చక్ర):-నందవరం మండలానికి చెందిన మాధవరావు దేశాయ్ ఎమ్మిగనూరు నియోజకవర్గంలో దాదాపు లక్షకు పైగా ఉన్న చూసి బీసీలను చిన్నచూపు చూసి మాట్లాడితే మాత్రం సహించేది లేదని, కురువ కులస్తులకు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఇస్తే మీకెందుకు ఇష్టం లేదని టీడీపీ నాయకులు కురువ మద్దిలేటి, రంగస్వామి నాయుడు, దామా నరసింహులు, బందే నవాజ్ ప్రశ్నించారు. ఎమ్మిగనూరు టీడీపీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆశీస్సులతో బీసీ సామాజిక వర్గానికి చెందిన కురువ మల్లయ్యకు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పార్టీ అధిష్టానం నిర్ణయించిందని వారు తెలిపారు. 1969 నుండి నేటి వరకు ఎవరు కూడా బీసీలకు చెందిన వారు ఎవరు కూడా చైర్మన్ కాలేదని తెలిపారు. అది కూడా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆశీస్సులతోనే కురువలకు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి వరించిందని తెలిపారు.చైర్మన్ గా కురువ మల్లయ్యకు ఇస్తే మాధవరావు దేశాయికి ఎందుకు ఇష్టం లేదో తెలుపాలని వారు డిమాండ్ చేశారు. వ్యవసాయం తెలిసిన వ్యక్తి కురువ మల్లయ్య అని, రైతుల కష్టాలు, రైతులు పడుతున్నా అవస్థలు గురించి ఆయనకు బాగా తెలుసని తెలిపారు. ఇప్పటికైనా మాధవరావు దేశాయ్ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య కు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అన్ని కులస్తులకు న్యాయం చేస్తున్నారని, పార్టీలో ఉంటూ పార్టీకి వెన్నుపోటు పొడిచిన వారికి ఎప్పుడు స్థానం ఉండదన్నారు. కర్ణాటక ప్రాంతమైన రాయచూరు లో కోవర్టు రాజకీయాలు చేసింది ఎవరని సూటిగా వారు ప్రశ్నించారు. 2014-19లో నీకు మార్కెట్ యార్డ్ చైర్మన్ చేసింది ఎవరు అని ప్రశ్నించారు. నియోజకవర్గ బీసీలందరూ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కి రుణపడి ఉంటారని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం వైపు ఎమ్మెల్యే ముందుకు పోతున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో దావిద్, నరసింహులు, సాలెం, డబ్బా ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## హత్యకు గురైన మాజీ ఎంపీటీసీ రమేష్‌నాయుడు కుటుంబానికి పరామర్శించిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి





ఓర్వకల్, జూన్ 11 (శ్రీచక్ర): హత్యకు గురైన మాజీ ఎంపీటీసీ రమేష్ నాయుడు కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎంపిటిసి రమేష్ నాయుడు కుటుంబానికి 2 లక్షల రూపాయలు చెక్కును అందజేసి కాటసాని రాంభూపాల్ రెడ్డి తరపున 50వేల రూపాయలు నగదును బుధవారం వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు మండల నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మిాదివేముల ప్రభాకర్ రెడ్డి, జడ్పిటిసి రంగనాథ్ గౌడ్, ఎంపీపీ తిప్పన్న, వైఎస్ఆర్సిపి పార్టీ మండల కన్వీనర్ చెన్నారెడ్డి, ఎంపిటిసి పద్మనాభ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ సెక్రటరీ తిప్పాయపల్లే హరినాథ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి భాస్కర్, పూడిచెర్ల మహేశ్వర రెడ్డి, నాగ తిరుపాల్, శకునాల ఎంపిటిసి ప్రవీణ్ కుమార్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గుట్టపాడు సుంకి రెడ్డి, హుస్సేనాపురం చిన్న అయ్యన్న, శకునాల పుల్లారెడ్డి, గ్రామ ప్రజలు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం బాలికల ఉన్నంత పాఠశాల చదువుతో అభివృద్ధితో మండలంలో ముందడుగు ఉంది

వెల్దుర్తి జూన్ 11( శ్రీ చక్ర) : మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని పీఎం బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రావతి పిల్లల చదువు విషయంలో శ్రద్ధ చూపి క్రీడ పరంగా ఆడపిల్లలు ముందు ఉండాలని వెల్దుర్తి పట్టణంలో పదవ తరగతిలో 85% తెప్పించినా అదేవిధంగా ఎస్ఎంసి చైర్మన్ దాది పోగు రాజేష్ స్కూల్ డెవలప్మెంట్ విషయంలో సొంత నిధులతో ముందడుగు ఉండి స్కూలు అనేక మరమ్మతులు చేయించి పిల్లలకి అన్నివేళలా సహరించే విధంగా కృషి చేస్తానని ప్రకటన తెలిపినారు



# వైసీపీలో జాయినింగ్స్ కు గ్రీన్ సిగ్నల్

గుంటూరు, జూన్ 11, వైసీపీలో రాజీనామాలు చేసే వారి సంఖ్య క్రమంగా తగ్గుతున్నట్లు కనిపిస్తుంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది పూర్తయిన నేపథ్యంలో ఇప్పటికే వెళ్లాల్సిన నేతలు వెళ్లిపోయారు. రాజ్యసభ సభ్యులు నలుగురు వెళ్లిపోగా, శాసనమండలి సభ్యులు మాత్రం ఆరుగురు వరకూ వెళ్లిపోయారు. శాసనసభకు ఎన్నికయిన పదకొండు మందిలోనూ, లోక్ సభకు ఎన్నికైన ముగ్గురిలోనూ ఏ ఒక్కరూ పార్టీని వీడలేదు. వీరంతా పార్టీని అంటిపెట్టుకునే ఉన్నారు. ఏదైనా రాజీనామాలు ఉంటే మొదటి ఏడాదిలోనే ఉంటాయి. ఇక ఏడాది సమయం పూర్తి కావడంతో పాటు వైసీపీ కి కొంత అనుకూల వాతావరణం ఏర్పడుతుందన్న సంకేతాలు కనిపిస్తుండటంతో ఇక రాజీనామాలు దాదాపు ఆగినట్లే అనుకోవాలి. ఒకరకంగా చూసుకుంటే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత టీడీపీ నుంచి రాజీనామాలు లేవు. అయితే తాజాగా రాజంపేట టీడీపీ నేత సుగవాసి సుబ్రహ్మణ్యం రాజీనామా చేయడంతో ఒకింత ఆ పార్టీకి షాక్ తగిలినట్లయింది. అధికార పార్టీకి ఏడాదిలోనే రాజీనామాలు మొదలవ్వడం, వైసీపీకి రాజీనామాలు ఆగిపోవడంతో ఒకింత ఫ్యాన్ పార్టీ అధినేత ఊపిరి పీల్చుకున్నారు. కూటమిలో మూడు పార్టీల నేతల మధ్య సఖ్యత లేకపోవడంతో పాటు నియోజకవర్గాల్లో విభేదాలు తీవ్ర స్థాయిలో ఉండటంతో లోకల్ గా ఉండే వైసీపీ నేతలు కూడా తమ ఆలోచనను మార్చుకున్నారని చెబుతున్నారు. నిన్న మొన్నటి వరకూ అవసరమైతే కూటమిలోని ఏ పార్టీలోనైనా చేరేందుకు సిద్ధమయ్యేందుకు ప్రయత్నించిన వైసీపీ నేతలు ఇప్పుడు పార్టీని వీడే ఆలోచనను మార్చుకున్నారు. వీడిన నేతలు... పైగా గత ఎన్నికలకు సమయంలో టిక్కెట్లు రాని కొందరు పార్టీని వీడి కొందరు వెళ్లిపోయారు. చివరి నిమిషంలో టిక్కెట్ కోసం కాంగ్రెస్ వంటి పార్టీల్లో చేరి పోటీ చేసి చేతులు కాల్చుకున్నారు. ఓటమి పాలయిన తర్వాత తిరిగి వైసీపీలోకి చేరేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని తెలిసింది. ముందుగా జిల్లా పార్టీ అధ్యక్షులతో టచ్ లోకి వెళ్లిన నేతలు జగన్ అనుమతి కోసం ఎదురు చూస్తున్నారని తెలిసింది. వచ్చే ఎన్నికలకు తాము పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని, తమకు ఉన్న ఆర్థిక బలంతో పాటు అనుచరుల బలం, ఓటు బ్యాంకు విషయాన్ని కూడా గుర్తు పెట్టుకోవాలని కొందరు నేతలు జిల్లా స్థాయి నేతలను అప్రోచ్ అవుతున్నట్లు సమాచారం. జగన్ గ్రీన్ సిగ్నల్ కోసం... అయితే వైసీపీ అధినేత వైఎస్ జగన్ నుంచి గ్రీన్ సిగ్నల్ అందకపోవడంతో చేరికలు ఇంకా మొదలు కాలేదని వైసీపీ సీనియర్ నేతలు చెబుతున్నారు. జగన్ అన్ని నివేదికలు చూసిన తర్వాత వారిలో కొందరి చేరికలకు అంగీకరించే అవకాశముందని తెలిసింది. ఇందులో రాయలసీమకు చెందిన నేతలు కొందరున్నారని చెబుతున్నారు. ఇక ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గానికి చెందిన నేతలు కూడా గత ఎన్నికల్లో టిక్కెట్ రాక పార్టీని వీడి వెళ్లిపోయారు. వారిలో కూడా కొందరు తిరిగి వైసీపీ గూటికి చేరుకునే ప్రయత్నం చేస్తుండటం విశేషం. అయితే జగన్ అన్ని రకాలుగా ఆలోచించి, నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులను అధ్యయనం చేసిన తర్వాత చేరికలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తారని తెలిసింది.

# సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు

విజయవాడ, జూన్ 11, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేసవి సెలవుల అనంతరం బడులు ప్రారంభమైన తొలిరోజే విద్యార్థులకు 'సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు' పంపిణీ చేసేందుకు కూటమి సర్కార్ ఏర్పాట్లు చేస్తుంది. జూన్ 12న స్కూళ్లు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు కిట్లు అందించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జూన్ 20లోపు పంపిణీ పూర్తి చేయాలని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించింది. ఈ కిట్‌లో ఒక్కో విద్యార్థికి పాఠ్య పుస్తకాలు, వర్క్, నోట్‌బుక్‌లు, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ, 3 జతల యూనీఫాం, బ్యాగ్, బూట్లు, 2 జతల సాక్సులు, బెల్ట్ అందించనున్నారు. ఒకటో తరగతి విద్యార్థులకు పిక్టోరియల్ డిక్షనరీని ఇవ్వనున్నారు. ఇప్పటికే దాదాపు 95 శాతం పాఠ్యపుస్తకాలు మండల కేంద్రాలకు చేరాయి. జూన్ 1వ తేదీ నుంచే ఇంటర్మీడియట్ విద్యార్థులకు కొత్త విద్యా సంవత్సరం ప్రారంభంకావడంతో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇప్పటికే నోట్‌బుక్‌లు, పాఠ్యపుస్తకాలను విద్యాశాఖ అందించింది. ప్రతి విద్యార్థికి అందించే విద్యార్థి మిత్ర కిట్‌పై ప్రభుత్వం సగటున రూ.2,279 ఖర్చు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులకు మొదటి సెమిస్టర్‌కు 1,67,81,374 పాఠ్యపుస్తకాలు అవసరం కానున్నాయి. వీటిలో ఇప్పటి వరకు దాదాపు 1,60,11,028 పుస్తకాలు ఆయా జిల్లా కేంద్రాలకు పంపించడం జరిగింది. అక్కడి నుంచి మండలాలకు 1,59,24,360 చేరాయి. అక్కడి నుంచి పాఠశాలలకు అన్ని వస్తువులు కలిపి కిట్‌గా అందించనున్నారు.2025-26 విద్యా సంవత్సరానికి 35,94,774 మంది విద్యార్థులకు కిట్లు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి రూ.953.71 కోట్లు ఖర్చు కానుంది. 1 నుంచి 8 తరగతుల విద్యార్థులకు ఏకరూప దుస్తులకు కుట్టుకూలి కింద రూ.120 అందిస్తారు. ఇక 9, 10 తరగతుల వారికి రూ.240 చెల్లించనున్నారు. ఏకరూప దుస్తులను ఈ ఏడాది సరికొత్త రంగులో అందించనున్నారు. ఆలీవ్ గ్రీన్ ప్యాంట్-గౌను, లైట్ ఎల్లో, గ్రీన్ చారల చొక్కా అందించనున్నారు. ఇక ఆరో తరగతి విద్యార్థులకు ఆంగ్లం-ఆంగ్లం-తెలుగు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలు అందించనున్నారు.

# క్రికెట్ లవర్స్ కు గుడ్ న్యూస్

విశాఖపట్టణం, జూన్ 11, విశాఖపట్నం వాసులకు గుడ్ న్యూస్.. మరీ ముఖ్యంగా ఉత్తరాంధ్రలోని క్రికెట్ అభిమానులకు ఇది పండగలాంటి వార్తనే చెప్పొచ్చు. ఎందుకంటే ప్రపంచకప్ మ్యాచులను వీక్షించే అవకాశం దక్కనుంది. అది కూడా ఒకటీ రెండు కాదు. ఏకంగా ప్రపంచకప్ మ్యాచ్‌లను ఐదింటిని చూసే అవకాశం దక్కింది. త్వరలోనే మహిళల వన్డే ప్రపంచకప్ 2025 జరగనున్న సంగతి తెలిసిందే. 2025 మహిళల వన్డే ప్రపంచకప్ మ్యాచ్‌ల కోసం ఐసీసీ ఇటీవల వేదికలను ఖరారు చేసింది. అందులో విశాఖపట్నం కూడా ఉంది. ఈ నేపథ్యంలోనే విశాఖపట్నంలోని ఏసీఏ వీడీసీఏ స్టేడియంలో మహిళల ప్రపంచకప్‌కు సంబంధించి ఐదు మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ విషయాన్ని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని (కేశినేని శివనాథ్) వెల్లడించారు.ఐదు ప్రపంచకప్ మ్యాచ్‌లతో పాటుగా ఒక వన్డే మ్యాచ్‌కు విశాఖపట్నం ఆతిథ్యం ఇవ్వనున్నట్లు కేశినేని చిన్ని వివరించారు. ఈ క్రమంలోనే విశాఖపట్నం స్టేడియాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు. మరోవైపు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో క్రికెట్ గ్రౌండ్లు నిర్మించేందుకు ఏసీఏ ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. తొలివిడతగా కర్నూలు, నెల్లూరులో క్రికెట్ స్టేడియాల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. అలాగే త్వరలోనే ఆంధ్రా ప్రీమియర్ లీగ్ నిర్వహణ కోసం ఏసీఏ ప్రణాళికలు రచిస్తోందని తెలిపారు.45 రోజుల్లోనే విశాఖపట్నం స్టేడియాన్ని ఆధునీకరించామని.. ఈ ఏడాదిలో రెండు ఐపీఎల్ మ్యాచ్‌లను కూడా నిర్వహించినట్లు కేశినేని శివనాథ్ గుర్తు చేశారు.

# రాజీనామాలకు ఆమోదం ఎప్పుడు...

విజయవాడ, జూన్ 11,ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కావస్తుంది. వైసీపీ అధికారం కోల్పోవడంతో అనేక మంది నేతలు పార్టీకి రాజీనామా చేశారు. అధికార పార్టీలోకి చేరిపోయేందుకు సిద్ధమవుతున్నారు. అందులో ప్రధానంగా ఎమ్మెల్సీలు చాలా మంది ఇప్పటికే వైసీపీతో పాటు ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేశారు. అయితే వారు గత కొంత కాలం నుంచి రాజీనామాలు ఆమోదించాలంటూ శాసనమండలి ఛైర్మన్ కు మొరపెట్టుకుంటున్నారు. అయితే ఇంత వరకూ రాజీనామాలు ఆమోదం పొందలేదు. మరొక వైపు రాజీనామా చేసిన ఎమ్మెల్యేలు అధికార పార్టీలో చేరేందుకు కూడా దారి రెడీ కాలేదు. రాజీనామా చేసిన వారిలో కొందరిని ఇంకా పార్టీలో చేర్చుకోలేదు. పోతుల సునీత ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. అయితే ఆమె రాజీనామాను శాసనమండలి ఛైర్మన్ ఆమోదించలేదు. అదే సమయంలో పోతుల సునీతను టీడీపీలో కూడా చేర్చుకోలేదు. పోతుల సునీతను పార్టీలోకి చేర్చుకోవద్దంటూ సొంత పార్టీ నేతల నుంచే అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. నాడు అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేశ్ పై విమర్శలు చేసిన పోతుల సునీతను పార్టీలోకి ఎలా చేర్చుకుంటారని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష సూటిగానే ప్రశ్నించారు. కేవలం శిరీష మాత్రమే కాదు టీడీపీ నేతలు, కార్యకర్తల నుంచి కూడా పెద్దయెత్తున విమర్శలు సోషల్ మీడియాలో కనపడటంతో ఆమెను పార్టీలోకి తీసుకోలేదు. ఒక కడప జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ, శానమండలి డిప్యూటీ ఛైర్మన్ జకియా ఖానమ్ కూడా పార్టీకి, తన పదవికి రాజీనామా చేశారు. జకియా ఖానమ్ రాజీనామా కూడా ఇంత వరకూ శాసనమండలి ఛైర్మన్ ఆమోదం పొందలేదు. తిరుమలలో టిక్కెట్ల కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొనడంతో జకియా ఖానమ్ ను టీడీపీ దూరం పెట్టింది. జనసేనలో చేరాలనుకున్నప్పటికీ అది కుదరలేదు. చివరకు జకియా ఖానమ్ బీజేపీలో చేరి కూటమి పార్టీలో కుదురుగా ఉండే ప్రయత్నం చేసింది. జకియా ఖానమ్ రాజీనామా ఆమోదం పొందితే అది బీజేపీకి దక్కే అవకాశముంది. ఎందుకంటే తమ పార్టీకి చెందిన నేత రాజీనామాతో ఖాళీ అయిన స్థానాన్ని తమకు ఇవ్వాలని కమలనాథులు పట్టు బట్టే అవకాశముంది. రాజీనామాలు ఆమోదం పొందక... ఇక మరో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ కూడా వైసీపీతో పాటు ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఆయన టీడీపీ నేతలతో భేటీ అయ్యారు. అధికారికంగా మాత్రం టీడీపీలో చేరలేదు. కానీ మర్రి రాజశేఖర్ రాజీనామాను కూడా ఆమోదించలేదు. వైసీపీ ఎమ్మెల్సీలుగా ఉన్న కర్రి పద్మశ్రీ, పోతుల సునీత, బల్లి కల్యాణ చక్రవర్తి, జయ మంగళ వెంకట రమణ, మర్రి రాజశేఖర్, జకియా ఖానంలు తమ పదవులకు రాజీనామాలు చేశారు. అయితే వీరిలో ఎవరి రాజీనామాలు ఆమోదం పొందకపోవడంతో వీరు ఏ పార్టీలో ఉన్నారన్నది ఇంకా అర్థం కాకుండా ఉంది. మండలి ఛైర్మన్ వీరిని మరొకసారి విచారించి రాజీనామాలు ఆమోదిస్తారని చెబుతున్నా ఏడాది కాలం పూర్తి అవుతున్నా కొత్త వారికి అవకాశం ఇవ్వాలన్న కూటమి పార్టీలకు కుదరడం లేదు. రాజీనామాలు ఆమోదం పొందితే వీరి స్థానంలో కొత్త వారికి అవకాశాలు వస్తాయి. అందుకోసం చాలా మంది ఎదురు చూస్తున్నారు. కానీ రాజీనామాలు మాత్రం ఆమోదం పొందడం లేదు.

# 10 మంది డేంజర్ లోనే...

విశాఖపట్టణం, జూన్ 11, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎమ్మెల్యేలపై చేస్తున్న సర్వేలలో షాకింగ్ విషయాలు బయటపడుతున్నాయట. చాలా మంది ఎమ్మెల్యేలు ప్రజల్లో వ్యతిరేకత ఎదుర్కొంటున్నారని సర్వేల ద్వారా స్పష్టమయిందంటున్నారు. జనసేన నుంచి గత శాసనసభ ఎన్నికల్లో 22 మంది ఎమ్మెల్యేలు గెలిచారు. పోటీ చేసిన అన్ని చోట్ల విజయం సాధించారు. హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ సాధించిన జనసేన వచ్చే ఎన్నికల్లో ఇంకా ఎక్కువ స్థానాల్లో పోటీ చేయాలని భావిస్తుంది. అయితే ఎన్నికయిన ఎమ్మెల్యేల్లో దాదాపు పది నుంచి పదిహేను మంది పై తీవ్ర వ్యతిరేకత ఉందని పవన్ కల్యాణ్ నిర్వహించిన సర్వేలో స్పష్టమయిందని చెబుతున్నారు. ఆ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల పనితీరు సక్రమంగా లేదన్న రిపోర్టులు పవన్ కు చేరాయట. అలాగే నరుకులు ఇవ్వాలంటూ ప్రజాసమన్యలను పరిష్కరించడంలో... కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేలు కావడంతో వారు ప్రజాసమస్యలను పరిష్కరించడంలో వెనకబడి ఉండటవే కాకుండా అవినీతి ఆరోపణలు కూడా ఎదుర్కొంటున్నారని తెలిసి పవన్ నివ్వెరపోయారు. పవన్ కల్యాణ్ ఏరి కోరి నిజాయితీని ప్రధాన అంశంగా తీసుకుని గత ఎన్నికల్లో అభ్యర్థులను ఎంపిక చేశారు. కూటమి హవాలో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేలు అయిన వారికి అవినీతి చేయడం కూడా పెద్ద చేతకావడం లేదని, నేరుగా వారే చేతులు చాస్తుండటంతో ప్రజల్లో పలుచనగా మారిపోయారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఇందులో మహిళ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారని తెలిసింది. దీంతో పాటు కూటమిలోని పార్టీ నేతలు కూడా సహకరించకపోతుండటంతో మరింత పరిస్థితి అధ్వాన్నంగా తయారైందన్న నివేదికలు అందాయని తెలుస్తోంది. ఉత్తరాంధ్ర జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యే కు భారీగా ఆస్తులున్నాయి. ఎన్నికలకు ముందే ఆర్థికంగా స్థిరపడిన కుటుంబమే అయినా ప్రతి పనికీ పర్సంటేజీలు దండుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయట. ఆ నియోజకవర్గంలో తొలిసారి జనసేన జెండా ఎగరడాన్ని టీడీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. దీంతో ఎమ్మెల్యేపై ఏ చిన్న అవకాశమొచ్చినా టీడీపీ, బీజేపీ నేతలే ఆ ఎమ్మెల్యేలు తమ అనుచరులతో సోషల్ మీడియాలో పోస్టింగ్ లు పెడుతూ బద్నాం చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిసి పవన్ ఒకింత ఆశ్చర్యపోయారట. దీంతో పాటు నియోజకవర్గంలో నామినేటెడ్ పదవుల విషయంలోనూ కూటమి పార్టీల నేతల మధ్య తలెత్తిన మనస్పర్థలు మరింత ఎమ్మెల్యే ప్రతిష్టను దిగజార్చేలా చేస్తున్నాయట.. ఇక గోదావరి జిల్లాలకు చెందిన ఒక ఎమ్మెల్యే పై కూడా ఆరోపణలు అధికంగా వచ్చాయి. తొలినాళ్లలో మంచి పేరు తెచ్చుకుని పవన్ దృష్టిలో పడిన ఆ ఎమ్మెల్యే చేతివాటం మామూలుగా లేదంటున్నారు. ప్రతి పనికీ పర్సంటేజీ దండుకుంటున్నారని తెలిసింది. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన యువకుడయిన ఆయన తన అనుచరులతో బెదిరింపులకు దిగుతూ కాంట్రాక్టర్ల నుంచి బెదిరించి మామూళ్లు వసూళ్లు చేస్తున్నారన్న సమాచారం సర్వేలో తేలింది. దీంతో వచ్చే ఎన్నికల్లో ప్రస్తుతం ఉన్న ఇరవై రెండు మంది ఎమ్మెల్యేలలో పది నుంచి పన్నెండు మంది ఎమ్మెల్యేలకు టిక్కెట్ దొరకడం కూడా కష్టమన్న అభిప్రాయం జనసేనలో వ్యక్తమవుతుంది. వారి స్థానంలో కొత్తవారిని ఎంపిక చేసే అవకాశాలున్నాయన్న టాక్ పార్టీలో గట్టిగా వినిపిస్తుంది.

# డిజిటల్ పాలనపై ప్రభుత్వం దృష్టి

నెల్లూరు, జూన్ 11, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జూన్ 12న ఎన్డీఏ కూటమి పాలన ఏడాది పూర్తి చేసుకుంటున్న సందర్భంగా 'సుపరిపాలన-స్వర్ణాంధ్రప్రదేశ్' వేడుకలను నిర్వహించనుంది. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్ అధికారులతో ఈ కార్యక్రమం జరగనుంది. ఏడాది పాలనలో ప్రభుత్వం అమరావతి అభివృద్ధికి ప్రాధాన్యమిస్తోంది. మెగా డీఎస్సీపై తొలి సంతకం, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు వంటి హామీలను నెరవేర్చింది. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించనుంది. డిజిటల్ పాలనపై ప్రభుత్వం దృష్టి సారించింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 12తో ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పాలనకు ఏడాది పూర్తి అవుతుంది. ఈ నేపథ్యంలో వేడుకలు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సుపరిపాలన-స్వర్ణాంధ్రప్రదేశ్ పేరుతో వేడుకలు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. సుపరిపాలన- స్వర్ణాంధ్రప్రదేశ్ పేరుతో రాష్ట్ర స్థాయి వేడుకలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్ అధికారులతో కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇందుకోసం ఏర్పాట్లు చేయాల్సిందిగా సీఎస్ ఆదేశించారు.మరోవైపు 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీలతో కూడిన ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. 175 స్థానాలకు 164 స్థానాలను కూటమి కైవసం చేసుకుంది.11 సీట్లకు పరిమితమైన వైసీపీ ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేకపోయింది. ఈ ఏడాది పాలనలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమరావతిని రాజధానిగా కొనసాగిస్తూ.. అమరావతి అభివృద్ధి పనులకు తొలి ప్రాధాన్యం ఇచ్చింది. ఏ ఫర్ అమరావతి, పీ ఫర్ పోలవరం అంటూ తమ ప్రభుత్వం ప్రాధాన్యాలను సీఎం నారా చంద్రబాబు నాయుడు తొలినాళ్లలోనే క్లారిటీ ఇచ్చారు.అలాగే ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసిన సీఎం చంద్రబాబు.. డీఎస్సీ పరీక్షలు కూడా నిర్వహించారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు చేస్తున్నారు. అలాగే అన్నా క్యాంటీన్ల ఏర్పాటు, ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పెంపు చేపట్టారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశారు. జూన్ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను ప్రారంభించనున్నారు. అలాగే ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని కూడా కూటమి ప్రభుత్వం అమలు చేయనుంది.పార్టీల సంగతికి వస్తే మూడు కూటమి పార్టీల మధ్య మంత్రిత్వ పదవుల దగ్గర నుంచి నామినేటెడ్ పదవుల వరకూ.. పరస్పర అవగాహనతో పాలన సాగుతోంది. అలాగే ప్రభుత్వం డిజిటల్ పాలనపై ఎక్కువ దృష్టి పెడుతోంది. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలను ప్రజలకు చేరువ చేశారు. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం పరిశ్రమలకు ప్రోత్సాహకాలు కూడా అందిస్తున్నారు. అయితే సూపర్ సిక్స్ హామీల అమలు వేగంగా జరగట్లేదని కొన్ని చోట్ల అసంతృప్తి వ్యక్తమవుతోంది. విపక్షం వైసీపీ కూడా ఇదే ప్రధాన అస్త్రంగా విమర్శలు చేస్తోంది.

# భారీ బహిరంగసభకు సిద్ధం...

విజయవాడ, జూన్ 11సుపరిపాలన-స్వర్ణాంధ్రప్రదేశ్ సభను నిర్వహించేందుకు ఉవ్విళ్లూరుతోంది కూటమి సర్కార్. గత అసెంబ్లీ ఎన్నికల్లో చారిత్రక విజయం సాధించి సంవత్సరం పూర్తవుతుండటంతో.. ఎంతో వినూత్నంగా సభను ప్లాన్ చేస్తోంది. సాధారణ వార్షికోత్సవ సభలా నేతల ప్రసంగాలకే పరిమితం కాకుండా అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభ వేడుకగా ఓ పెద్దపండుగలా మలచాలని ఏపీ సర్కార్ భావిస్తోంది. ఇప్పటికే వివిధ శాఖల కింద రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాజెక్టులు ప్రారంభించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఒక గ్రామం, నియోజకవర్గం కాకుండా, మొత్తం రాష్ట్రానికే అభివృద్ధి సంకేతాలు ప్రసరించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ విషయంలో ఇప్పటికే సంబంధిత అధికారులకు సీఎం కార్యాలయం స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది.ప్రజల చైతన్యం, పాలకుల నిబద్ధత, ప్రభుత్వ కార్యక్రమాల సమన్వయంలాంటి అంశాలు జూన్ 12నాటి వేడుకను ప్రత్యేకంగా నిలుపనున్నాయని భావిస్తున్నారు కూటమి ప్రభుత్వ పెద్దలు. అంతేకాదు.. సంవత్సరకాలంలో ఏం చేశారో ప్రజలకు చెప్పనున్నారు. ఏడాది పాలనలో రూ.9.5 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకురావడం.. దాదాపు 8.5 లక్షల ఉద్యోగ అవకాశాల కల్పనను ఏపీ సర్కారు తన సామర్థ్యంగా ప్రదర్శించాలని యోచిస్తోంది. పాలన అంటే అభివృద్ధి అని ప్రజలకు గుర్తుచేసే ప్రయత్నంగా ఈ సంబరాలు ఉండబోతున్నాయని అధికార వర్గాలు చెబుతున్నాయి.

# బూతు పురాణం ఆగేదెప్పుడు

విజయవాడ, జూన్ 11, అదేదో సినిమాలో జూనియర్ ఎన్టీఆర్.. బాబాయ్ బూతు అంటూ చెవులు మూసుకుంటాడు.. తట్టుకోలేక ఇబ్బంది పడుతుంటాడు.. గుర్తొచ్చింది కదా. ఇప్పుడు ఏపీ రాజకీయాలు కూడా అలానే ఉన్నాయి. అత్యంత దారుణంగా ఉన్నాయి. ప్రతిపక్షం, అధికార పక్షం ఏమాత్రం తగ్గకుండా బూతులు వాడటంలో పీహెచ్ డీ చేశాయి.ఇటీవల ఓ ఛానల్లో అమరావతి గురించి చర్చ జరిగినప్పుడు.. డిబేట్ ప్యానెల్ లో ఉన్న ఓ జర్నలిస్టు నెత్తి మాసిన వ్యాఖ్యలు చేశారు. అడవులుగా మాట్లాడారు. ఆ తర్వాత అది రాజకీయంగా దుమారాన్ని రేపింది. ఒక రకంగా అధికార పార్టీకి అనుకొని ఆయుధాన్ని ఇచ్చింది. ఇంకేముంది ఆంధ్రప్రదేశ్లో మంటలు మండటం మొదలైంది. కొంత కాలంగా సరైన అవకాశం కోసం ఎదురుచూస్తున్న కూటమి ప్రభుత్వం.. ఈ అవకాశాన్ని సక్రమంగా వినియోగించుకున్నది. ప్రతిపక్ష వైసిపి మీద దుమ్మెత్తి పోస్తోంది. ఇక ఈ వ్యవహారంలోకి రాజధానికి భూములు ఇచ్చిన మహిళా రైతులు ప్రవేశించడంతో వివాదం మరింత పెరిగింది. అది ఏకంగా సాక్షిలో పనిచేసే సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టుకు దారితీసింది. ఇక అప్పటినుంచి ఏపీలో రాజకీయ రచ్చ మరింత పెరిగిపోయింది.. ఇది ఎక్కడదాకా దారితీస్తుందో తెలియదు కానీ.. ఇప్పటికైతే మంటలు బీభత్సంగా మండేస్తున్నాయి.వైసీపీ అనుబంధ ఛానల్ లో వచ్చిన వ్యాఖ్యల నేపథ్యంలో.. కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా పని చేస్తుంది అనే ఓ చానల్లో డిబేట్ పెట్టారు. ఈ డిబేట్ లో రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి మాట్లాడారు.. ఇటీవల జరిగిన పరిణామాలను, ఇతర విషయాలను విషయాలను ఆ డిబేట్ నిర్వహించే జర్నలిస్ట్ ప్రస్తావించగా.. రేణుకా చౌదరి ఆగ్రహంతో ఊగిపోయారు. చాలా కాలం తర్వాత మీడియా ముందుకు వచ్చిన ఆమె తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.. అసలు జగన్ పుట్టగానే విజయమ్మ గొంతు నులిమి చం×× ఉంటే పీడ పోయేదని వ్యాఖ్యానించారు.. అయితే ఆమె చేసిన వ్యాఖ్యలను డిబేట్ నిర్వహించే జర్నలిస్టు ఖండించినప్పటికీ.. అప్పటికే జరగాల్సిన ప్రచారం జరిగిపోయింది.. దీనిని వైసిపి అనుకూల సోషల్ మీడియా విభాగం తెగ ప్రచారం చేస్తోంది. నాడు కొమ్మినేని శ్రీనివాసరావు డిబేట్ నిర్వహిస్తుంటే ఎవరో చేసిన వ్యాఖ్యలను తమ పార్టీకి ఆపాదించారని.. తమ పార్టీ నాయకుడిని విమర్శిస్తున్నారని.. ఇప్పుడు మరి కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేసే ఛానల్ లో రేణుకా చౌదరి ఈ తీరుగా వ్యాఖ్యలు చేశారు.. ఈ లెక్కన చంద్రబాబుకు కూడా వాటిని ఆపాదించాలా? అంటూ వైసీపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు."ప్రజా సమస్యలను ప్రస్తావించినందుకు ఇబ్బంది పెడుతున్నారు. ఇచ్చిన హామీలను అమలు ఎందుకు చేయడం లేదని ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు.. టీవీలలో చర్చ వేదికలు నిర్వహిస్తుంటే అరెస్టులు చేస్తున్నారు.. ఒకరకంగా హక్కుల హననానికి పాల్పడుతున్నారు. అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు. ఏదో ఒక మాట నోరు జారి అన్నందుకు విపరీతంగా ప్రచారం చేస్తున్నారు. మరి ఇప్పుడు మీ అనుకూల చానల్స్ లో ఇలాంటి డిబేట్ నిర్వహిస్తే దాన్ని ఏమనుకోవాలి.. ఏకంగా గొంతు నులిమి.. అని వ్యాఖ్యలు చేస్తే వాటిని ఎలా చూడాలి.. ఇంత దారుణంగా ప్రవర్తిస్తున్న మీ మీద ఎటువంటి చర్యలు తీసుకోవాలి.. అధికారంలో ఉన్న కాబట్టి ఏదైనా చెల్లిపోతుంది అనుకుంటున్నారా.. ఇది ప్రజాస్వామ్యం కాదా.. ఇక్కడ అధికార పార్టీకి మాత్రమే హక్కులు ఉంటాయా.. ప్రతిపక్ష పార్టీకి హక్కులు ఉండవా" అంటూ వైసిపి నాయకులు ప్రశ్నిస్తున్నారు. సోషల్ మీడియాలో కూటమి ప్రభుత్వ తీరును ఎండగడుతున్నారు. అయితే దీనికి పోటీగా కూటమి ప్రభుత్వ నాయకులు కూడా గతంలో ఉన్న వీడియోలను పోస్ట్ చేస్తున్నారు. మొత్తంగా చూస్తే అటు కూటమి.. ఇటు వైసిపి మధ్య ఒక రకమైన ప్రచ్ఛన్న యుద్ధం ఆంధ్రప్రదేశ్లో సాగుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

## అది సాక్షి కార్యాలయం కాదు.. ఫర్నిచర్ గోడౌన్

ఏలూరు,ఏలూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. ఏలూరులో జరిగిన అగ్ని ప్రమాద ఘటనకు సాక్షి మీడియాకు సంబంధం లేదు. ఇది ఒక ఫర్నిచర్ షాప్ గోడౌనని అన్నారు. ఈ ప్రమాద ఘటనలో దగ్ధం అయిన ఫర్నిచర్ యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశాం. పోలీసులు మంటలు ఆర్పుతూ ఉన్న సమయం తర్వాత అక్కడికి దెందులూరు మహిళలు నిరసన కార్యక్రమంలో భాగంగా ర్యాలీగా అక్కడికి చేరుకున్నారు - ఘటన సమయంలో ఉన్న వీడియోలలో ఇది స్పష్టంగా రికార్డ్ అయిందని అన్నారు.అసలు జరిగిన ప్రమాద ఘటనకు సాక్షి కి ఎలాంటి సంబంధం లేదు. అలాగే మంటలు ఏర్పడే సమయానికి ర్యాలీ కనీసం 200 మీటర్లు దూరంలోనే ఉంది. ఏలూరులో సాక్షి కార్యాలయంపై దాడి అని, సాక్షి ఫర్నిచర్ దగ్ధం అని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాలు అవాస్తవం - ఎవరైనా అసత్య ప్రచారాలు చేస్తే వాళ్లపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని అన్నారు

# స్పోర్ట్స్ న్యూస్

# అయ్యర్ అలాంటోడు కాదు.. సెలెక్టర్లపై గంగూలీ ఆగ్రహం

శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో టీమిండియా ఇంగ్లాండ్‌తో 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం సన్నాహాలు చేస్తోంది. యువ ఆటగాళ్లతో నిండిన ఈ జట్టుకు ఇంగ్లాండ్‌లో గెలవడం కష్టమే కానీ అసాధ్యం కాదు. ఇటువంటి సమయంలో టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ శ్రేయస్ అయ్యర్‌ను జట్టులో చేర్చకపోవడంపై సెలెక్టర్లపై తీవ్ర విమర్శలు గుప్పించారు.జూన్ 20 నుంచి భారత జట్టు తొలి టెస్ట్ మ్యాచ్ ఆడనుంది. దీని కోసం జూన్ 7 నుంచి ఆటగాళు ఇంగ్లాండ్‌లో ప్రాక్టీస్ చేస్తున్నారు. జస్‌ప్రీత్ బుమ్రా, రిషబ్ పంత్, కరుణ్ నాయర్ వంటి ఆటగాళ్ల అనుభవం ఈ పర్యటనలో తప్పకుండా ఉపయోగపడుతుంది. అయితే చాలా మంది యువ ఆటగాళ్లకు ఇంగ్లాండ్ పరిస్థితులు సవాలుగా మారనున్నాయి. ఓ ఇంటర్వ్యూలో సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ.. " ఆస్ట్రేలియాలో మన యువ జట్టు అద్భుతంగా రాణించింది. అప్పుడు రోహిత్-విరాట్ లేరు. శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్, అభిమన్యు, యశస్వి జైస్వాల్, కరుణ్ నాయర్ తిరిగి వచ్చారు. నా దృష్టిలో ఇది వీరందరికీ ఒక అవకాశం.. ఎటువంటి ఒత్తిడి లేదు.



ఈ పరిస్థితులు మీకు సవాలు విసురుతాయి కానీ మిమ్మల్ని తీర్చిదిద్దుతాయి కూడా."అని అన్నారు.ఈ ఇంటర్వ్యూలో సౌరవ్ గంగూలీ శ్రేయస్ అయ్యర్‌ను జట్టులో చేర్చకపోవడంపై సెలెక్టర్లపై సౌరవ్ గంగూలీ విమర్శలు గుప్పించారు. సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ.. " శ్రేయస్ అయ్యర్ ఒక సంవత్సరంగా తన అత్యుత్తమ ప్రదర్శన ఇస్తున్నాడు. శ్రేయస్ అయ్యర్ జట్టులో ఉండాల్సింది. శ్రేయస్ అయ్యర్ జట్టు నుంచి బయట ఉండాల్సిన ఆటగాడు కాదు. అయ్యర్ ఇప్పుడు ఒత్తిడిలో కూడా మంచి ఇన్నింగ్స్ లు ఆడుతున్నాడు. బాధ్యతలను అర్థం చేసుకుంటున్నాడు. షార్ట్ బంతులను కూడా ఆడుతున్నాడు. టెస్ట్ క్రికెట్ భిన్నంగా ఉన్నప్పటికీ శ్రేయస్ అయ్యర్ ఈ సిరీస్‌లో చేరితే అతని సామర్థ్యాన్ని చూడాలని కోరుకుంటున్నాను." అని గంగూలీ పేర్కొన్నారు.శ్రేయస్ అయ్యర్ టెస్ట్ కెరీర్‌ను పరిశీలిస్తే.. 14 మ్యాచ్‌లలో 24 ఇన్నింగ్స్‌లలో 36.86 సగటుతో 811 పరుగులు చేశాడు. అందులో ఒక సెంచరీ, 5 అర్థ సెంచరీలు ఉన్నాయి. శ్రేయస్ అయ్యర్ తన చివరి టెస్ట్ మ్యాచ్‌ను ఫిబ్రవరి 2024లో ఇంగ్లాండ్ జట్టుతో ఆడాడు.

భారత టెస్ట్ జట్టు:శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్, వికెట్ కీపర్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురేల్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్ దీప్, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్.

# ముంబై ఇండియన్స్‌కు కొత్త కెప్టెన్‌గా నికోలస్ పూరన్!

వెస్టిండీస్ విధంసకర బ్యాటర్ నికోలస్ పూరన్ అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన ఒక రోజు తర్వాత ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ అతనికి కీలక బాధ్యతను అప్పగించింది. మేజర్ లీగ్ క్రికెట్ (ఓఎల) 2025 సీజన్‌కు ముంబై ఇండియన్స్ న్యూయార్క్ జట్టుకు కెప్టెన్‌గా నికోలస్ పూరన్‌ను నియమించారు. గత మేజర్ లీగ్ క్రికెట్ సీజన్‌లో ముంబై ఇండియన్స్ న్యూయార్క్‌కు కీరన్ పొలార్డ్ నాయకత్వం వహించి జట్టును టైటిల్‌కు నడిపించాడు. అయితే ఈ సారి కొత్త సీజన్‌కు కీరన్ పొలార్డ్ స్థానంలో నికోలస్ పూరన్‌ను కెప్టెన్‌గా నియమించారు. ఇది నికోలస్ పూరన్‌కు అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయిన వెంటనే లభించిన కీలక బాధ్యతనికోలస్ పూరన్‌కు ఐపీఎల్ 2025 చాలా అద్భుతంగా సాగింది. లక్నో సూపర్ జెయింట్స్ నికోలస్ పూరన్‌ను రూ.21 కోట్ల రూపాయలకు రీటైన్ చేసుకుంది. నికోలస్ పూరన్ ఈ నిర్ణయాన్ని సమర్థిస్తూ తాను ఎందుకు ఇంత భారీ మొత్తానికి రీటైన్ అయ్యాడో నిరూపించుకున్నాడు. ఐపీఎల్ 2025లో నికోలస్ పూరన్ విధ్వంసకర బ్యాటింగ్ ప్రదర్శనతో 14 మ్యాచ్‌ల్లో 524 పరుగులు




చేశాడు. ఐపీఎల్‌లో పూరన్ స్ట్రైక్ రేట్ 196.25గా ఉంది. ఇందులో 5 అర్థ సెంచరీలు కూడా ఉన్నాయి. అంతే కాకుండా నికోలస్ పూరన్ సీజన్-18లో 40 సిక్సర్లు కొట్టి ఆ సీజన్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాటర్‌గా నిలిచాడు.తన 9 ఏళ్ల అంతర్జాతీయ కెరీర్‌లో నికోలస్ పూరన్ వెస్టిండీస్ తరఫున 61 వన్డేలు, 106 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. వన్డేలలో నికోలస్ పూరన్ 3 సెంచరీలు, 11 అర్థసెంచరీలతో సహా 1983 పరుగులు చేశాడు. టీ20లలో నికోలస్ పూరన్ 13 అర్థ సెంచరీలతో 2275 పరుగులు సాధించాడు.మేజర్ క్రికెట్ లీగ్ 2025 రేపటి (జూన్ 12) నుంచి జులై 13 వరకు అమెరికాలో జరగనుంది. మేజర్ క్రికెట్ లీగ్‌లో మొత్తం ఆరు జట్టు పాల్గొననున్నాయి. లాస్ ఏంజెల్స్ నైట్‌రైడర్స్ జట్టుకు సునీల్ నరైన్, ముంబై ఇండియన్ న్యూయార్క్‌కు నికోలస్ పూరన్, శాన్‌ఫ్రాన్సిస్కో యూనికార్న్స్‌కు కోరే ఆండర్సన్, సియాటిల్ ఒర్కాస్ జట్టుకు హెన్రిచ్ క్లాసెన్, టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్టుకు డుప్లెసిస్, వాషింగ్టన్ ఫ్రీడంకు మ్యాక్స్‌వెల్ కెప్టెన్లుగా వ్యవహరించనున్నారు.

# నికోలస్ పూరన్ రిటైర్మెంట్‌కు కారణాలు ఇవే!

వెస్టిండీస్ విధ్వంసకర బ్యాటర్ నికోలస్ పూరన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. 29 ఏళ్ల వయసులోనే దేశం తరఫున ఆడలేనని ప్రకటించాడు. విధ్వంసకర బ్యాటింగ్‌కు మారు పేరు అయిన నికోలస్ పూరన్ నిర్ణయం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఎంతో ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నానని, తనపై ప్రేమను చూపించిన అభిమానులకు కృతజ్ఞతలు అంటూ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా నికోలస్ పూరన్ ఓ సుదీర్ఘ పోస్ట్‌ను పంచుకున్నాడు.'డియర్ ఫ్యాన్స్.. చాలా ఆలోచనలు, పరిశీలనల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకాలని నిర్ణయించుకున్నాను. ఈ ఆట నాకెంతో ఇచ్చింది. ఇంకా ఇస్తూనే ఉంటుంది. ఈ ప్రయాణంలో ఎంతో ఆనందం, ఎన్నో మరుపురాని జ్ఞాపకాలు ఉన్నాయి. వెస్టిండీస్‌కు ప్రాతినిథ్యం వహించడాన్ని గర్వంగా భావిస్తున్నా. మెరూన్ జెర్సీని ధరించడం, మైదానంలో నిలబడి జాతీయ గీతం ఆలపించడం.. జట్టు కోసం సాయశక్తులా కృషి చేయడం.. ఇవన్నీ నాకు ఎంత ముఖ్యమో మాటల్లో చెప్పలేను. వెస్టిండీస్ జట్టుకు సారథ్యం వహించడం ఎప్పటికీ మరిచిపోలేను.అత్యంత అరుదైన గౌరవంగా భావిస్తాను. నాపై ప్రేమను చూపించిన అభిమానులకు కృతజ్ఞతలు. కష్ట సమయాల్లో అండగా నిలిచారు. నా సక్సెస్‌ను సెలెబ్రేట్ చేసుకున్నారు. నా కుటుంబం, స్నేహితులు, నా సతీమణితో పాటు నా ఈ ప్రయాణంలో నాతో నడిచిన మీకు ధన్యవాదాలు. మీ మద్దతు, నమ్మకం నన్ను నిలబెట్టాయి. నా కెరీర్‌లో అంతర్జాతీయ అధ్యాయం ముగిసినప్పటికీ.. వెస్టిండీస్ క్రికెట్‌పై నాకున్న ప్రేమ ఎప్పటికీ చెక్కు చెదరదు. వెస్టిండీస్ జట్టు మరింత బలంగా మారడంతో పాటు అద్భుతమై విజయాలు అందుకోవాలని కోరుకుంటా.'అని




నికోలస్ పూరన్ తన పోస్ట్‌లో పేర్కొన్నాడు.అంతర్జాతీయ క్రికెట్‌లో నిలకడగా రాణించ లేకపోవడం, బిజీ షెడ్యూల్, ఇతర కమిట్‌మెంట్ల కారణంగా నికోలస్ పూరన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవల చాలా మంది ఆటగాళ్లు జాతీయ జట్టు తరఫున ఆడటం కంటే ఫ్రాంచైజీ క్రికెట్ వైపు ఎక్కువ మొగ్గు చూపుతున్నారు. పూరన్ కూడా ఇదే బాటలో నడిచినట్లు అర్థమవుతోంది. ఇతర వ్యక్తిగత కారణాలు కూడా అతని రిటైర్మెంట్ నిర్ణయంపై ప్రభావం చూపి ఉండవచ్చనే అభిప్రాయం కలుగుతోంది. ముఖ్యంగా ఫ్రాంచైజీ క్రికెట్‌తో తీరికలేని క్రికెట్ ఆడుతుండటంతో ఫ్యామిలీకి సమయం కేటాయించలేకపోతున్నాననే బాధ పూరన్‌ను వెంటాడినట్లు తెలుస్తోంది. మరింత ఫిట్‌గా ఉండటంతో పాటు సుదీర్ఘ కాలం ఫ్రాంచైజీ క్రికెట్ ఆడాలనే లక్ష్యంతో పూరన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు అర్థమవుతుంది. ఏది ఏమైనా నికోలస్ పూరన్ ఆకస్మిక నిర్ణయం వెస్టిండీస్ క్రికెట్‌కు పెద్ద ఎదురు దెబ్బ అని చెప్పవచ్చు.

# వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్.. టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా.. ఆస్ట్రేలియా ఫస్ట్ బ్యాటింగ్



లండన్: డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియాతో జరుగుతున్న వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్లోఇవాళ టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా జట్టు మొదట బౌలింగ్ ఎంచుకున్నది. ఆస్ట్రేలియా తరఫున ఓపెనర్‌గా లబుషేన్ ఆడనున్నాడు. సఫారీ జట్టులోకి లుంగి ఎంగిడి వచ్చాడు. వరల్డ్ టెస్టు ర్యాంకింగ్స్‌లో ప్రస్తుతం ఆస్ట్రేలియా టాప్‌లో ఉన్నది. దక్షిణాఫ్రికా మూడవ స్థానంలో ఉంది. ఆసీస్ బ్యాటర్ లబుషేన్ టెస్టుల్లో తొలిసారి ఓపెనింగ్ చేయనున్నాడు. కెమరూన్ గ్రీన్ మూడవ స్థానంలో బ్యాటింగ్ రానున్నాడు. ఆసీస్ జట్టులోకి హేజిల్‌వుడ్‌ను తీసుకున్నారు. స్కాట్ బోలాండ్‌కు అవకాశం దక్కలేదు.

# డబ్ల్యూటీసీ టోర్నీ.. ఇండియాకు దక్కే ప్రైజ్‌మనీ ఎంతంటే?




ముంబై : వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ ఇవాళ ప్రారంభం అవుతోంది. దక్షిణాఫ్రియా, ఆస్ట్రేలియా జట్ల మధ్య లార్డ్స్‌లో టైటిల్ సమరం జరగనున్నది. డబ్ల్యూటీసీ విజేతలకు చెందిన ప్రైజ్‌మనీని గతంలోనే ఐసీసీ ప్రకటించింది. అయితే విజేత, రన్నరప్ జట్లతో పాటు మూడో స్థానంలో నిలిచిన టీమిండియా జట్టుకు ఎంత ప్రైజ్‌మనీ దక్కుతుందో ఇప్పటికే వెల్లడించారు.టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్లోకి ఇండియా ప్రవేశించలేదు. కానీ ఆ జట్టుకు ప్రైజ్‌మనీలో భాగంగా 12.33 కోట్లు ఇవ్వనున్నారు. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య జరిగే మ్యాచ్‌లో విజేతకు 3.6 మిలియన్ల డాలర్లు ఇవ్వనున్నారు. ఇక రన్నరప్ జట్టుకు 2.1 మిలియన్ల డాలర్ల ప్రైజ్‌మనీ ఇస్తారు.రెండేండ్లపాటు 9 జట్ల మధ్య హోరాహోరీగా సాగిన డబ్ల్యూటీసీ సైకిల్‌లో 69.44 శాతంతో అగ్రస్థానం దక్కించుకున్న దక్షిణాఫ్రికా.. 19 టెస్టులాడి 13 విజయాలు, 67.54 శాతంతో రెండో స్థానంలో నిలిచిన ఆస్ట్రేలియా.. టైటిల్ కోసం నేటి నుంచి అమీతుమీ తేల్చుకోనున్నాయి. ప్యాట్ కమ్మిన్స్ నేతృత్వంలోని ఆస్ట్రేలియా జట్టు టైటిల్‌ను నిలబెట్టుకునేందుకు ప్రయత్నించనున్నది.2023 జూన్‌లో జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్లో ఇండియాను ఓడించి ఆస్ట్రేలియా టైటిల్ నెగ్గిన విషయం తెలిసిందే. ఇక తొలిసారి డబ్ల్యూటీసీ టైటిల్ గెలిచి చరిత్ర సృష్టించాలని టెంబ బవుమా నేతృత్వంలోని దక్షిణాఫ్రికా ప్రయత్నిస్తోంది.

# తిలక్ వర్మకు బంపర్ లిఫ్ట్!.. సూర్యకు ఎదురుదెబ్బ!

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ బుధవారం(జూన్ 11) నాడు విడుదల చేసిన తాజా టీ20 ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లకు మిశ్రమ ఫలితాలు లభించాయి. ఐపీఎల్ 2025 సీజన్ కారణంగా అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లు తక్కువగా జరగడంతో, ర్యాంకింగ్స్‌లో పెద్దగా మార్పులు కనిపించలేదు. అయితే, కొందరు ఆటగాళ్ల ర్యాంకింగ్స్‌లో స్వల్ప మార్పులు సంభవించాయి.పురుషుల టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా విధ్వంసకర ఓపెనర్ ట్రావిస్ హెడ్ తన నంబర్ వన్ స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. ట్రావిస్ హెడ్ 856 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. భారత యువ సంచలనం అభిషేక్ శర్మ 829 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి తన స్థానాన్ని నిలుపుకున్నాడు. ఈ తాజా ర్యాంకింగ్స్‌లో భారత యువ బ్యాటర్ తిలక్ వర్మకు ఒక స్థానం మెరుగుపడింది. 804 పాయింట్లతో తిలక్ వర్మ నాలుగో స్థానం నుంచి మూడో స్థానానికి చేరుకున్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన టీ20 సిరీస్ నుంచి ఇంగ్లాండ్ ఆటగాడు ఫిల్ సాల్ట్ తన పేరును ఉపసంహరించుకోవడంతో అతని ర్యాంకు పడిపోయి తిలక్ వర్మకు లాభం చేకూరింది. సాల్ట్ ఒక స్థానం దిగజారి నాలుగో స్థానానికి చేరుకున్నాడు.భారత స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్‌కు టీ20 ర్యాంకింగ్స్‌లో నిరాశ ఎదురైంది. 739 పాయింట్లతో సూర్యకుమార్ యాదవ్ ఒక స్థానం దిగజారి ఐదో స్థానం నుంచి ఆరో స్థానానికి చేరుకున్నాడు. 772 పాయింట్లతో సూర్య స్థానాన్ని ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్ ఆక్రమించాడు. జోస్ బట్ల ఒక స్థానాన్ని మెరుగుపరచుకుని ఐదో స్థానానికి చేరుకున్నాడు.వచ్చే వారం కొత్త ఐసీసీ ర్యాంకింగ్‌లో కూడా మార్పులు జరిగే అవకాశం ఉంది. ఎందుకంటే జూన్ 11 నుండి లండన్‌లోని లార్డ్స్ మైదానంలో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ 2025లో తలపడుతున్నాయి. ఈ కారణంగా కొత్త టెస్ట్ ర్యాంకింగ్‌లో మార్పులు జరగనున్నాయి.




# కాఫీ , టీ...ఈ రెండింటిలో ఏది ఆరోగ్యానికి మంచిదో తెలుసా..?



ప్రపంచవ్యాప్తంగా కోట్ల మందికి ఉదయం లేవగానే కావాల్సింది ఒక కప్పు వేడివేడి పానీయం. కొందరు కాఫీ లేకుండా రోజు మొదలుపెట్టలేరు, మరికొందరు టీ తో రోజుకు శ్రీకారం చుడతారు. అయితే, ఈ రెండు పానీయాల్లో ఆరోగ్యానికి ఏది ఎక్కువ ప్రయోజనకరమైనది? ఈ ప్రశ్న తరచుగా చర్చకు వస్తుంది. రెండింటికీ వాటివైన ప్రత్యేకతలు, ఆరోగ్య ప్రయోజనాలు, కొన్ని పరిమితులు ఉన్నాయి. వాటిని లోతుగా పరిశీలిద్దాం. కాఫీ: కెఫిన్ ఏకాగ్రతను పెంచి, అలసటను తగ్గిస్తుంది. వ్యాయామం చేసే ముందు కాఫీ తాగడం వల్ల శారీరక పనితీరు మెరుగుపడుతుంది.కాఫీలో క్లోరోజెనిక్ యాసిడ్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి శరీర కణాలను ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి.టైప్ 2 డయాబెటిస్, పార్కిన్సన్ వ్యాధి, లివర్ వ్యాధులు, కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో కాఫీ సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి.పరిమితులు: సాయంత్రం వేళల్లో లేదా నిద్రకు ముందు కాఫీ తాగితే నిద్రకు భంగం కలగవచ్చు.అధిక కెఫిన్ ఆందోళన, గుండె దడకు కారణం కావచ్చు. కొంతమందికి కాఫీ వల్ల ఎసిడిటీ లేదా కడుపులో మంట రావచ్చు. టీ: టీలో ముఖ్యంగా గ్రీన్ టీ, బ్లాక్ టీలలో ఫ్లేవనాయిడ్లు, కేటెచిన్లు వంటి యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి, ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి, కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఒ-థియానిన్ ఒత్తిడిని తగ్గించి, మెదడులో ఆల్ఫా తరంగాలను పెంచి ప్రశాంతతను కలిగిస్తుంది. టీ క్రమం తప్పకుండా తాగడం వల్ల గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదం తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. టీలోని కొన్ని సమ్మేళనాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. పరిమితులు: భోజనంతో పాటు టీ తాగితే శరీరంలో ఐరన్ శోషణకు ఆటంకం కలగవచ్చు. తక్కువ మొత్తంలో ఉన్నప్పటికీ, కొంతమందికి టీలోని కెఫిన్ కూడా నిద్రలేమికి కారణం కావచ్చు. నిజానికి, ఏది "మంచిది" అనేది మీ వ్యక్తిగత ఆరోగ్య లక్ష్యాలు, సున్నితత్వంపై ఆధారపడి ఉంటుంది.మీరు తక్షణ ఉత్సాహం, ఏకాగ్రత కోరుకుంటే, కాఫీ మంచి ఎంపిక.మీరు ప్రశాంతత, దీర్ఘకాలిక ఆరోగ్య ప్రయోజనాలు, తక్కువ కెఫిన్ కోరుకుంటే, టీ ఉత్తమమైనది. చివరి మాట: రెండూ కూడా మితంగా తీసుకుంటే ఆరోగ్యానికి ప్రయోజనకరమైనవే. చక్కెర, క్రీములు లేదా పాలు ఎక్కువగా కలపకుండా ఉండటం ముఖ్యం, ఎందుకంటే ఇవి వాటి ఆరోగ్య ప్రయోజనాలను తగ్గించవచ్చు. మీ ఆరోగ్య అవసరాలు, రుచి ప్రాధాన్యతలను బట్టి మీ రోజువారీ పానీయాన్ని ఎంచుకోండి. గుర్తుంచుకోండి, ఆరోగ్యం అనేది కేవలం ఒక పానీయంపై ఆధారపడి ఉండదు, సమతుల్య ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, తగినంత నిద్ర కూడా అవసరం!

# వయసు పెరిగినా కంటి చూపు తగ్గకుండా ఉండాలా.. ఈ చిట్కాలు పాటించండి



వయసు పెరిగే కొద్దీ మన కంటి చూపు మందగిస్తుంటుంది. ముఖ్యంగా సమీప వస్తువులు స్పష్టంగా కనపడకపోవడం, కంటి శుక్లం , రెటీనా మధ్య భాగం దెబ్బతినడం వంటివి సాధారణంగా వృద్ధాప్యంలో వచ్చే సమస్యలు. ఇంకా మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులు కూడా కంటి ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. అయితే, కొన్ని అలవాట్లు పాటిస్తే వృద్ధాప్యం వచ్చినా కంటి చూపును కాపాడుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..పోషకాల ఆహారంవిటమిన్ ం, అ, ఇ, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, అలాగే పోషకాలు ఉన్న ఆహారాలు కంటికి చాలా ఉపయోగపడతాయి. ఈ పోషకాలు ఆక్సిడేషన్ (శరీరంలో హాని కలిగించే ప్రాసెస్)ను తగ్గించి, రెటీనా ఆరోగ్యాన్ని కాపాడతాయి. అందుకే ఆకుకూరలు, చేపలు, క్యారెట్, గింజలు ఎక్కువగా తినడం మంచిది.నీరు తగినంత నీరు తాగితే కళ్ళు తేమగా ఉంటాయి. ఇది డ్రై ఐ సింద్రోమ్ (కళ్ళు ఎండిపోయి అసౌకర్యం కలిగించటం)ను తగ్గిస్తుంది. ఇది వృద్ధాప్యంలో చాలా సాధారణం. కాబట్టి, ఎక్కువగా నీరు తాగుతూ ఆరోగ్యంగా ఉండండి.స్క్రీన్ ఎక్కువగా చూడండి కంప్యూటర్, ఫోన్ స్క్రీన్ ఎక్కువగా చూస్తే కళ్ళు అలసిపోతాయి. అందుకే 20-20-20 నియమం పాటించండి. అంటే ప్రతి 20 నిమిషాలకి 20 అడుగుల దూరంలో ఉన్న దేనినైనా 20 సెకన్ల పాటు చూడండి. ఇది కంటి ఒత్తిడిని తగ్గిస్తుంది.వ్యాధులను నియంత్రించండి మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులను నియంత్రించండి. ఈ వ్యాధులు కంటి రక్తనాళాలకు హాని కలిగించి చూపు కోల్పోవడానికి కారణం అవుతాయి. కాబట్టి మీ చక్కెర, రక్తపోటును తరచూ తనిఖీ చేయించుకుని డాక్టర్ చెప్పిన మందులు సరిగా తీసుకోండి.సరైన వెలుతురు పుస్తకం చదవడం, పని చేయడం వంటి వాటికి తగినంత వెలుతురు ఉండాలి. తక్కువ వెలుతురులో పని చేస్తే కళ్ళ మీద ఒత్తిడి పెరుగుతుంది. కాబట్టి, వెలుతురు ఉన్న ప్లేస్‌లో పని చేయండి.వ్యాయామం చేయండి శరీరం ఆరోగ్యంగా ఉండటం కంటి ఆరోగ్యానికి కూడా మంచిది. అలాగే కంటికి సంబంధించిన కొన్ని ప్రత్యేక వ్యాయామాలు కూడా చేయడం వల్ల కంటి శక్తి మెరుగుపడుతుంది. మొత్తానికి, పాటిస్తే వయసు పెరిగినా మీ కంటి చూపును దెబ్బతీయకుండా రక్షించుకోవచ్చు.

# ఈ 5 హెర్బల్ డ్రింక్స్ తాగడం వల్ల బరువు తగ్గవచ్చు..



ఈ రోజుల్లో చాలా మంది ఫిట్‌గా ఉండాలని కోరుకుంటున్నారు. అందుకోసం కొంతమంది జిమ్‌కి వెళ్తుంటే, ఇంకొందరు డైటింగ్ చేస్తుంటారు. కానీ ఇంట్లోనే ఉన్న కొన్ని ఆహార పదార్థాలతో తయారయ్యే కొన్ని పానీయాలు కూడా బరువు తగ్గించడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. సరైన ఆహారం, వ్యాయామం తోపాటు వీటిని తిసుకుంటే ఆరోగ్యంగా ఉండటమే కాకుండా, బరువు తగ్గవచ్చని అంటున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..నిమ్మకాయ నీరు నిమ్మకాయ నీరు ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఉన్న విటమిన్ అ శరీరంలో జీవక్రియను మెరుగుపరుస్తుంది. రోజుకోసారి, ఉదయాన్నే ఖాళీ కడుపుతో నిమ్మకాయ నీరు తాగితే బరువు తగ్గుతారని నిపుణులు చెబుతున్నారు.తేనె కలిపిన నిమ్మకాయ నీరు నిమ్మకాయ నీటిలో తేనె కలిపి తాగితే మంచి ఫలితం ఉంటుంది. ముఖ్యంగా రాత్రి భోజనం తరువాత తాగితే ఇది జీర్ణక్రియను మెరుగుపరచి, బరువు తగ్గించడంలో సహాయపడుతుంది.కొత్తమీర నీరు కొత్తమీర నీరు ఆకలిని నియంత్రించడంలో, జీర్ణాన్ని మెరుగుపరచడంలో ఉపయోగపడుతుంది. ఒక కప్పు నీటిని మరిగించి అందులో కొత్తమీర వేసి 10 నిమిషాలు మరిగించాలి. తర్వాత ఫిల్టర్ చేసుకొని తాగవచ్చని నిపుణులు చెబుతున్నారు.దాల్చిన చెక్క నీరు దాల్చిన చెక్క శరీరంలో చక్కెర స్థాయిని సమతుల్యంలో ఉంచుతుంది. రాత్రి పడుకునే ముందు ఈ నీటిని తాగితే శరీరంలో మేలైన మార్పులు వస్తాయి. ముఖ్యంగా బరువు తగ్గడంలో సహాయపడుతుంది.జీలకర్ర నీరు జీలకర్ర నీరు శరీరానికి చాలా మంచిది. ఇది టాక్సిన్స్‌ను బయటికి పంపిస్తుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో తాగితే మంచి ఫలితం ఉంటుంది. బరువు తగ్గడానికీ సహాయపడుతుంది.

# పాలు.. పండ్లు కలిపి తింటున్నారా.. ఈ ముఖ్యమైన విషయాలు తెలుసుకోండి..

పాలలో ప్రోటీన్, కాల్షియం వంటి అనేక ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. మరోవైపు పండ్లలో ఫైబర్, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కానీ ఈ రెండింటినీ కలిపి తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదేనా? ఈ విషయంపై నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం..పాలు.. పండ్లు కలిపి తింటున్నారా.. ఈ ముఖ్యమైన విషయాలు తెలుసుకోండి..పాలు, పండ్లు రెండూ ఆరోగ్యానికి మంచివే. పాలలో ప్రోటీన్, కాల్షియం, విటమిన్లు ఉంటాయి. అలాగే పండ్లలో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు ఉన్నాయి. కానీ ఈ రెండింటినీ కలిపి తినడం ఆరోగ్యానికి మంచిదేనా? ఈ విషయంపై నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం..జీర్ణ సమస్యలు పండ్లు త్వరగా జీర్ణమవుతాయి. కానీ పాలు జీర్ణం కావడానికి టైం పడుతుంది. ఈ రెండూ కలిపి తింటే, జీర్ణక్రియ మందగిస్తుంది. ఫలితంగా కొంతమందికి కడుపు ఉబ్బరం, గ్యాస్, అసౌకర్యం కలగొచ్చు. కాబట్టి, ఈ రెండింటినీ కలిపి తినడం ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు.విష పదార్థాలు ఆయుర్వేదం ప్రకారం, పుల్లని పండ్లు (నారింజ, స్ట్రాబెర్రీలు వంటివి) పాలతో కలిపి తినడం మంచిది కాదు. ఈ రెండింటినీ కలిపి తినడం వల్ల శరీరంలో విష పదార్థాలుగా మారుతాయి. దీని వలన అలసటగా అనిపించడం, రోగనిరోధక శక్తి తగ్గిపోవడం వంటి సమస్యలు



కూడా వస్తాయి.చర్మ సమస్యలుపాలు పండ్లూ కలిపి తినడం వల్ల జీర్ణం సరిగా కాకపోతే, ముఖంపై మొటిమలు, దద్దుర్లు, చర్మం ఉప్పగా మారటం వంటి సమస్యలు రావచ్చు. కాబట్టి, వీటిని ఎప్పుడూ కలిపి తినకూడదు.ఏం చేయాలి?పాలు, పండ్లను వేర్వేరుగా తినడం మంచిది. మధ్యలో కనీసం 30 నిమిషాల గ్యాప్ ఉండాలి.కలిపి తినాలంటే మామిడి లేదా అరటిపండ్లతో పాలను తీసుకోవచ్చు.పాలను బాగా మరిగించి, చల్లబర్చిన తర్వాత తీసుకుంటే మంచిది.పాలూ, పండ్లూ ఆరోగ్యానికి మంచివే కానీ కలిపి తినేటప్పుడు జాగ్రత్త అవసరం.

# పాలను ఇలా మరిగిస్తే.. ఆరోగ్యానికి ముప్పు తప్పదు..



పాలు ఆరోగ్యానికి మంచివి. వీటిని ఎక్కువుగా మరిగించి తాగుతారు. అయితే, పొరపాటున కూడా ఈ లోహపు పాత్రలలో పాలు మరిగించడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే పాలు విషపూరితంగా మారే అవకాశం ఉందని అంటున్నారు.నేటి కాలంలో ప్రజలు తమ ఇళ్లలో రాగి, ఇత్తడి వంటి అనేక రకాల లోహ పాత్రలను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. అయితే, పొరపాటున కూడా ఈ పాత్రలలో పాలు మరిగించడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే పాలు విషపూరితంగా మారే అవకాశం ఉందని చెబుతున్నారు. పాలను ఏ పాత్రలలో మరిగించడం ప్రమాదకరమో, ఏ పాత్రలలో మరిగించడం సురక్షితమో ఇప్పుడు తెలుసుకుందాం..రాగి పాత్రలు రాగి పాత్రలో నిల్వ చేసిన నీరు తాగడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. కానీ పాలు లేదా పాల ఉత్పత్తులను పొరపాటున కూడా రాగి పాత్రలో ఉడికించకూడదు లేదా నిల్వ చేయకూడదు. పాలను రాగిలో వేడి చేసిన వెంటనే, అది పాలలో కరగడం ప్రారంభమవుతుంది. దీనివల్ల పాలు విషపూరితంగా మారుతాయి. ఇత్తడి పాత్రలు ఇత్తడి పాత్రలు చాలా మందికి సంప్రదాయంగా ఇష్టమైనవే. కానీ ఇందులో లోపలి పొర (టిన్ లైనింగ్) లేకపోతే, దాని లోహం నేరుగా పాలతో రియాక్ట్ అవుతుంది. దీని వల్ల పాలు త్వరగా పాడవుతాయి. ఆరోగ్యానికి హానికరంగా మారుతాయి.అల్యూమినియం పాత్రలు అల్యూమినియం పాత్రలు రోజువారీ వంటలో ఎక్కువగా వాడతారు. కానీ ఇందులో ఎక్కువసేపు పాలు మరిగిస్తే అల్యూమినియం పాలలోకి చేరి అది తినేవారికి నెమ్మదిగా నష్టాన్ని కలిగిస్తుంది. ఇది అల్జీమర్స్ వంటి మెదడు సంబంధిత సమస్యలకు కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. నాణ్యత లేని స్టీల్ పాత్రలు చౌకగా దొరికే స్టీల్ పాత్రలు ఫుడ్ గ్రేడ్ కాకపోతే అందులో ఉండే లోహాలు వేడికి లొంగి పాలలోకి కలిసే ప్రమాదం ఉంది. దీని వల్ల పాలు విషపూరితంగా మారుతాయి. గాజు పాత్రలు గాజు రసాయనాలతో రియాక్ట్ కావు. అందుకే గాజు పాత్రలలో పాలను ఉడికించడం పూర్తిగా సురక్షితం. కానీ గాజు పగిలే అవకాశం ఎక్కువగా ఉండటం వల్ల జాగ్రత్తగా వాడాలి.స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు అధిక నాణ్యత గల స్టెయిన్‌లెస్ స్టీల్ పాలను మరిగించడానికి చాలా సురక్షితమైనది. ఇది మానవ ఆరోగ్యానికి హాని కలిగించదు, వాడటానికి కూడా సులభంగా ఉంటుంది.

# ఈ పువ్వు మధుమేహ వ్యాధిగ్రస్తులకు దివ్య ఔషధం..




డయాబెటిస్ అనేది ఒక సాధారణ ఆరోగ్య సమస్య. ఈ వ్యాధిని మధుమేహం లేదా షుగర్ వ్యాధి అని కూడా అంటారు. రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. ఇది సాధారణంగా ప్యాంక్రియాస్ సరిగ్గా ఇన్సులిన్ ఉత్పత్తి చేయలేకపోవడం వల్ల లేదా శరీరం ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించలేకపోవడం వల్ల వస్తుంది. నేటి కాలంలో చిన్న పిల్లలు మొదలుకుని పెద్దలవరకు చాలా మంది ఈ చక్కెర వ్యాధితో బాధపడుతున్నారు. దీని కోసం కొంతమంది మందులు వాడతారు. మరికొందరు ఇన్సులిన్ తీసుకుంటారు. కానీ, అరటి పువ్వు డయాబెటిస్‌కు ఒక అద్భుతంలా పనిచేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.అరటి పువ్వు మధుమేహానికి దివ్య ఔషధమని అంటున్నారు. దీని నుండి అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు. అరటి పువ్వులు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను స్థిరంగా ఉంచుతాయని, దీనిలోని ఫైబర్ ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తుందని అంటున్నారు. దీని కారణంగా రక్తంలో చక్కెర స్థాయిలు సమతుల్యంగా ఉంటాయని చెబుతున్నారు.అరటి పువ్వులో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని నివారిస్తాయి. దీనివల్ల దీర్ఘకాలిక వ్యాధులు కూడా తగ్గుతాయి. అరటి పువ్వులో మెగ్నీషియం చాలా సమృద్ధిగా ఉంటుంది. మెగ్నీషియం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ బి6 కూడా ఉంటుంది. ఇవి మహిళల్లో రుతుక్రమ సమస్యలను నివారించి ఆరోగ్యాన్ని కాపాడతాయి. అంతేకాకుండా, ఇందులో ఉండే విటమిన్లు ఎ, సి, పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. కాలానుగుణ వ్యాధులను నివారిస్తాయి. ఇది శరీరంలో కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది.

# ఉదయాన్నే ఇవి తింటున్నారా.. జాగ్రత్త..

ఉదయాన్నే అల్పాహారం తినడం ఆరోగ్యానికి చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన అల్పాహారంతో మీ రోజును ప్రారంభించాలి. సరైన పోషకాలు లేని అల్పాహారం తీసుకుంటే రోజంతా అలసటగా ఉంటుంది. ఆరోగ్యంపై చెడు ప్రభావం పడుతుంది. కాబట్టి, అల్పాహారంను సమతుల్యంగా ఎంచుకోవాలి. అలా కాకుండా ఉదయాన్నే వీటిని తింటే ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..పాలతో తృణధాన్యాలు చాలా మంది పాలలో తృణధాన్యాలు వేసుకోని తింటుంటారు. వీటిని ఆరోగ్యానికి మంచివిగా భావిస్తారు. కానీ ఇలా తినడం మంచిది కాదు. ఎందుకంటే తృణధాన్యాలలో చక్కెర ఉంటుంది. ఇది శరీరంలో చక్కెర స్థాయిని ఒక్కసారిగా పెంచేస్తుంది. దీని వల్ల త్వరగా ఆకలేస్తుంది, అంతే కాదు దీర్ఘకాలంలో మధుమేహం వచ్చే ప్రమాదం కూడా ఉంటుంది.బ్రెడ్ చాలామంది బ్రెడ్ మంచిదని అల్పాహారంగా దీనిని తీసుకుంటుంటారు. కానీ, ఇది జీర్ణ సమస్యలను తెస్తుంది. బ్రెడ్ ఎక్కువగా ప్రాసెస్ చేయబడిన కార్బోహైడ్రేట్ కాబట్టి ఇది కడుపులో గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు తలెత్తేలా చేస్తుంది. పైగా దీన్ని తిన్న తర్వాత త్వరగా ఆకలేస్తుంది.బాగెల్స్ బాగెల్స్ కూడా ప్రాసెస్ చేసిన పిండితో తయారవుతాయి. వీటిలో ఫైబర్ లేకపోవడంతో శరీరానికి అవసరమైన పోషకాలు అందవు. అల్పాహారంగా తింటే రక్తంలో చక్కెర మితిమీరినంతగా పెరగొచ్చు. దాంతో పాటు రోజంతా మళ్లీ మళ్లీ తినాలనిపిస్తుంది.ఫ్రూట్ జ్యూస్ చాలా మంది అల్పాహారంగా ఫ్రూట్ జ్యూసులు తీసుకుంటారు. అయితే, చాలా పండ్ల రసాల్లో చక్కెర శాతం అధికంగా ఉంటుంది. పైగా, పండ్లను రసం చేసేటప్పుడు వాటిలో ఉండే ఫైబర్ పోతుంది. ఫైబర్ లేకపోతే, జ్యూస్ తాగిన వెంటనే రక్తంలో చక్కెర పెరుగుతుంది. దీని బదులు తాజా పండ్లు తినడం మంచిది.ఆరోగ్యంగా అనిపించే ప్రతి అల్పాహారం నిజంగా మంచిదే అని అనుకోవద్దు. పోషకాలు సమతుల్యంగా ఉండేలా, జీర్ణశక్తికి అనుకూలంగా ఉండేలా అల్పాహారాన్ని ఎంచుకోవాలి. ఉదయం మీరు ఏమి తింటే అది మీ ఆరోగ్యాన్ని నిర్ధారిస్తుంది. కాబట్టి, జాగ్రత్తగా ఆలోచించి తినండి.







# హరి హర ..కింగ్‌డమ్ ఏంటీ నాన్నా పులి ఆట?





పవర్ స్టార్ పవన్‌కల్యాణ్ నటిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీ 'హరి హర వీరమల్లు'.17వ శతాబ్దం నేపథ్యంలో సాగే ఈ సినిమాలో పవన్ రాబిన్ హుడ్ తరహాలో సాగే గజదొంగగా కనిపించనున్నారు. మొఘల్ సామ్రాజ్యం నాటి పీరియాడిక్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాని జూన్ 12న భారీ స్థాయిలో రిలీజ్ చేస్తున్నామంటూ ఇటీవల టీమ్ ప్రకటించింది. క్రిష్‌తో పాటు జ్యోతికృష్ణ డైరెక్ట్ చేసిన ఈ సినిమా రిలీజ్ మరోసారి వాయిదా పడటం పవన్ అభిమానుల్ని కలవరానికి గురి చేస్తోంది. పార్ట్ 1 మరోసారి వాయిదా పడిందని, జూన్ 28న రిలీజ్ చేస్తున్నామని, ఓవర్సీస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ పోస్ట్ చేయడంతో అంతా అవాక్కయ్యారు. దీనిపై 'హరి హర టీమ్ స్పందించింది. ఈ ప్రచారంలో నిజం లేదని తేల్చి చెప్పింది. ఆ పోస్ట్‌లని నమ్మకండని, మా సోషల్ మీడియా ఖాతాల ద్వారా త్వరలోనే రిలీజ్ డేట్‌ని అధికారికంగా ప్రకటిస్తామని వెల్లడించింది. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ఆలస్యం కావడం వల్లే 'హరి హర విడుదల మరోసారి వాయిదా పడినట్టుగా తెలుస్తోంది. ఇక దీనితో పాటు వాయిదా పడుతున్న మూవీ 'కింగ్‌డమ్'. రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ నటించిన భారీ పాన్ ఇండియా మూవీ 'కింగ్ డమ్'. గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్నాడు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీలో సత్యదేవ్ విలన్‌గా నటిస్తున్నాడు. ఈ మూవీ రిలీజ్ కోసం గత కొన్ని నెలులగా రౌడీ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 'లైగర్' తరువాత రౌడీ సైలెంట్ అయిపోవడంతో ఈ మూవీతో మళ్లీ ట్రాక్‌లోకి రావాలని బలంగా కోరుకుంటున్నారు. అయితే ఈ సినిమా కూడా వరుసగా వాయిదా పడుతూ వస్తోంది. ముందు ఈ మూవీని మార్చి 28న రిలీజ్ చేస్తామని టీమ్ ప్రకటించింది. కానీ అది జరగలేదు. ఇక రీసెంట్‌గా జూలై 4న రిలీజ్ చేస్తున్నామంటూ మరో డేట్‌ని ప్రకటించింది. కానీ ఇప్పుడు ఆ డేట్‌న కూడా 'కింగ్‌డమ్ వచ్చే అవకాశం కనిపించడం లేదనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి. అదే రోజు నితిన్ 'తమ్ముడు' రిలీజ్‌కు రెడీ అవుతుండటంతో 'కింగ్‌డమ్' జూలై 4న రిలీజ్ అయ్యే ఛాన్సే లేదనే వాదన వినిపిస్తోంది. 'తమ్ముడు' జూలై 4న రిలీజ్ కానున్న నేపథ్యంలో 'కింగ్‌డమ్'ని జూలై 25కు పోస్ట్ పోన్ చేయబోతున్నారని ప్రచారం జరుగుతోంది. దీంతో హరి హర వీరమల్లు, కింగ్‌డమ్ సినిమాల రిలీజ్‌ల కోసం ఎదురు చూస్తున్న అభిమానులు, సినీ లవర్స్ ఏంటీ నాన్నా పులి ఆట? అని వాపోతున్నారు. ఈ తరహాలో ఏ సినిమాలు వాయిదా పడలేదని, ఈ రెండు సినిమాలకే ఎందుకు ఇలా జరుగుతోందని అభిమానులు ఫీల్ అవుతున్నారట. మరి ఈ విషయం మేకర్స్ గమనిస్తున్నారో లేదో.



# ఎన్టీఆర్ బావమరిది.. వదిలేసి మంచి పని చేశాడు!

కొత్త హీరోలు కెరీర్ ఆరంభంలో చేసిన ఏదైనా సినిమా రిలీజ్‌కు నోచుకోక ఆగిపోవడం.. ఈలోపు వేరే సినిమాలు హిట్టయి వాళ్ల రేంజ్ మారిపోవడం.. ఆ తర్వాత ఆ ఆగిన సినిమా తెరపైకి రావడం.. దాన్ని ఆ హీరోలు లైట్ తీసుకోవడం.. చాలా సందర్భాల్లో జరిగింది. హీరోకు క్రేజ్ పెరిగాక దాన్ని క్యాష్ చేసుకోవాలని చూస్తారు కానీ... దాని వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదు. ఇప్పుడు ఎన్టీఆర్ బావమరిది నార్నె నితిన్ విషయంలోనూ అదే జరిగింది. అతడి తొలి సినిమాగా విడుదల కావాల్సిన శ్రీశ్రీశ్రీ రాజావారు.. ఎన్నో ఏళ్లు మరుగున పడి, ఈ శుక్రవారం విడుదలైంది. కానీ అది రిలీజవుతున్న సంగతే జనాలకు తెలియదు. చూసిన జనాలు కూడా పెదవి విరుస్తున్నారు. విడుదలైందే పరిమిత థియేటర్లలో. వాటిలోనూ ఆక్యుపెన్సీలు లేవు. ఈ చిత్రాన్ని శతమానం భవతితో జాతీయ అవార్డు సాధించిన సతీశ్ వేగేశ్న రూపొందించడం విశేషం. కానీ శతమానం భవతి తర్వాత పూర్తిగా ఫామ్ కోల్పోయిన సతీశ్.. ఈ చిత్రంలోనూ అదే ఫామ్‌ను చూపించారు. రొటీన్ కథ.. ఆసక్తి రేకెత్తించని కథనంతో నీరసం తెప్పించేశారని చూసిన ప్రేక్షకులు అంటున్నారు. నార్నె నితిన్ తొలి చిత్రంగా విడుదలైన మ్యాడ్ సూపర్ హిట్టయిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత అతడి నుంచి వచ్చిన ఆయ్, మ్యాడ్ స్క్వేర్ కూడా ఘనవిజయం సాధించాయి. నితిన్ క్యామియో రోల్ చేసిన సింగిల్ సైతం బాగా ఆడింది. ఈ సినిమాల పేర్లను పోస్టర్ల మీద వేసి.. వాటి హీరో నటించిన చిత్రం అంటూ ప్రచారం చేసుకుంది శ్రీశ్రీశ్రీ రాజావారు టీం. అయినా ప్రేక్షకులు ఈ సినిమా వైపు చూడలేదు.ఓ మలయాళ సినిమా ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రం మీద నితిన్‌కు ముందు నుంచే నమ్మకం లేనట్లుంది. అందుకే దీన్ని పక్కన పెట్టేశాడు. వేరే చిత్రాల్లో నటించాడు. అవి మంచి ఫలితాన్నందుకున్నాయి. ఎట్టకేలకు శ్రీశ్రీశ్రీ రాజావారును రిలీజ్ చేస్తుంటే.. ఆ చిత్రాన్ని నితిన్ ఓన్ చేసుకోలేదు. ప్రమోషన్లకు రాలేదు. దాని గురించి ఒక ట్వీట్ కూడా వేయలేదు. దీంతో ప్రేక్షకులు కూడా ఈ సినిమాను పట్టించుకోలేదు. సినిమా ఎలా ఉన్నా కాస్త ప్రమోట్ చేయాల్సిందని కొందరంటుంటే.. దీన్ని అలా వదిలేయడమే మంచిదైందని కొందరంటున్నారు.

# పవన్ వెర్సన్ బాలయ్య.. తగ్గేదెవరు?

మెగా, నందమూరి బాక్సాఫీస్ క్లాష్ కొత్తేమీ కాదు. దశాబ్దాల నుంచి చూస్తున్నదే. ఈ సంక్రాంతికి కూడా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మూవీ గేమ్ చేంజర్, నందమూరి బాలకృష్ణ సినిమా డాకు మహారాజ్ పోటీ పడ్డాయి. అంతకుముందు చిరు సినిమా వాల్తేరు వీరయ్య, బాలయ్య చిత్రం వీరసింహారెడ్డి





ఢీకొట్టాయి. గతంలో ఇంకా మరెన్నో సందర్భాల్లో మెగా, నందమూరి బాక్సాఫీస్ పోరును చూశాం. కానీ ఈ ఏడాది దసరాకు మరోసారి పోరు తప్పేలా లేదు.కానీ ఇప్పటిదాకా జరిగిన క్లాష్‌లు వేరు. ఈ పోరు వేరు. ఇప్పటికే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమా ఓజీకి సెప్టెంబరు 25ను రిలీజ్ డేట్‌గా ఎంచుకున్నారు. పవన్ సినిమా వస్తోందంటే.. అంతకుముందే ఆ డేట్‌కు ఫిక్సయిన బాలయ్య చిత్రం అఖండ-2 రాదనే అనుకున్నారంతా. కానీ లేటెస్ట్‌గా రిలీజ్ చేసిన టీజర్లో సేమ్ డేట్ వేశారు. పక్కాగా సినిమా ఆ రోజే రాబోతోందని తేల్చేశారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో బాలయ్య, పవన్ మధ్య పోరును చూడాలని వారి అభిమానులు కోరుకోవట్లేదు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, జనసేనలతో కూడిన కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. గతంలో పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ బాలయ్య, పవన్ మధ్య ప్రస్తుతం మంచి సంబంధాలున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ఇద్దరు హీరోలు బాక్సాఫీస్ దగ్గర తలపడితే బాగుండదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సినిమాల కారణంగా ఇరువురి అభిమానుల మధ్య కలహాలు మొదలై.. సోషల్ మీడియాలో ఫ్యాన్ వార్స్ తీవ్రమవుతాయేమ అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఈ రోజుల్లో అభిమానులు.. అవతలి హీరోల మీద సోషల్ మీడియాలో విషం చిమ్మడం పెరిగిపోతోంది. సంక్రాంతి టైంలోనూ అదే జరిగింది. తమ హీరో సినిమా బాగా ఆడాలని అనుకోవడం కంటే.. అవతలి హీరో సినిమా నాశనమైపోవాలని కోరుకునేవాళ్లే ఎక్కువైపోయారు. ఇందుకోసం పనిగట్టుకుని విష ప్రచారాలు చేసుకుంటున్నారు. తద్వారా అభిమానుల మధ్య వైరం పెరిగిపోతోంది. ఒకేసారి ఇద్దరు స్టార్ హీరోల సినిమాలు రిలీజైనపుడు ఈ పరిస్థితి ఎక్కువగా ఉంటోంది. ఈ నేపథ్యంలో దసరాకు ఇద్దరు హీరోల్లో ఒకరు తగ్గి వేరే డేట్ చూసుకుంటే మంచిదేమో అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# బన్నీ - త్రివిక్రమ్ క్రేజీ ప్రాజెక్ట్ పరిస్థితేంటీ?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ క్రేజ్ 'పుష్ప 2' తో పతాక స్థాయికి చేరింది. సుకుమార్ డైరెక్ట్ చేసిన ఈ భారీ పాన్ ఇండియా మూవీ ఇండియాతో పాటు వరల్డ్ వైడ్‌గా బాక్సాఫీస్ వద్ద చేసిన హంగామా అంతా ఇంతా కాదు. రిలీజ్ టైమ్‌లో తెలుగు రాష్ట్రాల్లో వివాదాల కారణంగా హాట్ టాపిక్‌గా నిలిచిన ఈ మూవీ ఓ సంఘటనతో వైరల్డ్ వైడ్‌గా వైరల్‌గా మారడం తెలిసిందే. ఆ క్రేజ్‌తో ఈ సినిమా అనుకున్న దానికి మించి వరల్డ్ వైడ్‌గా బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయిలో రూ.1800 కోట్లకు మించి వసూళ్లని రాబట్టి బన్నీ కెరీర్‌తో సరికొత్త హిస్టరీని క్రియేట్ చేసిందిఈ క్రేజీ పాన్ ఇండియా మూవీ తరువాత అల్లు అర్జున్ మాటల మాంత్రికుడిగా పేరున్న త్రివిక్రమ్‌తో ఓ భారీ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టాలని ప్లాన్ చేశారు. దీన్ని అధికారికంగా కూడా ప్రకటించారు. అయితే మైథలాజికల్ టచ్‌తో భారీ స్థాయిలో తెరపైకి తీసుకురావాలనుకున్న ఈ ప్రాజెక్ట్‌కు మరింత సమయంపట్టే అవకాశం ఉన్న నేపథ్యంలో బన్నీ తాజాగా మరో ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం తెలిసిందే. తమిళ దర్శకుడు అట్లీ డైరెక్షన్‌లో పాన్ వరల్డ్ మూవీకి అల్లు అర్జున్ రెడీ అయ్యారు.సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న ఈ మూవీకి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ చకచక జరిగిపోతోంది.



# ధనుష్ 'కుబేర' రన్ మూడు గంటలు కాదా?

ప్రతి డైరెక్టర్, ప్రొడ్యూసర్‌కు రన్ టైమ్ టెన్షన్ ఉండేది కానీ 'అర్జున్ రెడ్డి' తరువాత ఆ టెన్షన్ ఎవరిలోనూ కనిపించడం లేదు. ఎందుకంటే కంటెంట్ బాగుంటే రన్ టైమ్ పెద్ద ఇష్యూ కాదని అర్జున్‌రెడ్డి నిరూపించడంతో చాలా వరకు స్టార్ హీరోలు, డైరెక్టర్లు రన్ టైమ్ 3 గంటలు అయినా సరే వెనుకాడటం లేదు. ఈ మధ్య విడుదలైన యానిమల్, పుష్ప 2 రన్ టైమ్ కూడా మూడు గంటలపైనే ఉండటం, అవి ప్రేక్షకుల్ని విశేషంగా అలరించడంతో ఇప్పుడు అంతా తమ సినిమాల రన్ టైమ్ మూడు గంటలపైనే ఉండేలా చూసుకుంటున్నారు. ఇదిలా ఉంటే సెన్సిటీవ్ సినిమాల దర్శకుడిగా పేరున్న శేఖర్ కమ్ముల ప్రస్తుతం ధనుష్ హీరోగా కింగ్ నాగార్జున కీలక పాత్రలో 'కుబేర'ని తెరకెక్కించిన విషయం తెలిసిందే. రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించిన ఈ మూవీ జూన్ 20 అంటే మరో పదిరోజుల్లో పాన్ ఇండియా మూవీగా వరల్డ్ వైడ్‌గా భారీ స్థాయిలో రిలీజ్‌కు రెడీ అవుతోంది. ధనుష్ బిచ్చగాడిగా, నాగార్జున కోటీశ్వరుడిగా నటించిన ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ సందర్భంగా ఈ మూవీ రన్ టైమ్‌పై రక రకాల వార్తలు షికారు చేయడం మొదలైంది. శేఖర్ కమ్ముల రెగ్యులర్‌గా తన సినిమాల కోసం ఎక్కువ ఫుటేజ్‌ని వాడుతాడని, దాన్ని ఎడిటర్ టేబుల్ వద్దకు వచ్చేసరికి కావాల్సిన వరకు ట్రిమ్ చేస్తారనే టాక్ ఉంది. అయితే ఇటీవల రన్ టైమ్ విషయంలో ఎవరూ రాజీపడటం లేదు కాబట్టి 'కుబేర' రన్ టైమ్ కూడా మూడు గంటలకు పైనే ఉంటుందని అంతా భావించారు. కానీ అందుకు భిన్నంగా శేఖర్ కమ్ముల ప్లాన్ చేసుకుని ఈ మూవీ రన్ టైమ్‌ని మూడు గంటలలోపే కుదించడం విశేషం. ఒక దశలో ఈ సినిమా రన్ టైమ్ మూడు గంటల నలభై ఐదు నిమిషాలు ఉంటుందని కూడా ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారాలకు ఫుల్ స్టాప్ పెడుతూ టీమ్ 'కుబేర' రన్ టైమ్‌ని 2 గంటల 50 నిమిషాలకు ఫిక్స్ చేశారు. నాగార్జున కారణంగా తెలుగు రాష్ట్రాల్లో మంచి బిజినెస్ చేసిన ఈ మూవీకి ప్రమోషన్స్ మాత్రం ఆశించిన స్థాయిలో లేకపోవడం సినీ అభిమానుల్ని కలవరానికి గురి చేస్తోంది. పాన్ ఇండియా మూవీగా రిలీజ్‌కానున్న ఈ ప్రాజెక్ట్‌కు ఆశించిన స్థాయిలో పబ్లిసిటీ లేకపోవడం, ఇప్పటికీ దేవిశ్రీప్రసాద్ రెండు పాటలని ఇంకా పెండింగ్ పెట్టడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**